Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 89 Issue No : 89 | బుధవారం Wednesday | మార్చి 4, 2026 4 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ప్రధాని మౌనం భారత్ ఖ్యాతిని దిగజారుస్తోంది

» రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల వివాదంపై ప్రధాని మోడీ మౌనం ప్రపంచంలో భారత్ ఖ్యాతిని దిగజారుస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మంగళవారం పేర్కొన్నారు. ప్రపంచక్రమాన్ని నిర్వచించడానికి ఒక మార్గంగా దేశాధినేత హత్యకు మద్దతు ఇస్తున్నారా లేదా అనే దానిపై ప్రధాని మోడీ మాట్లాడాలని, సమాధానం చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్ష దాడులతో పాటు, ఇతర మధ్యప్రాచ్య దేశాలపపై ఇరాన్ దాడులను ఖండించాలని ఆయన అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసిన సంగతి తెలిసిందే.అమెరికా-ఇజ్రాయిల్-ఇరాన్‌ల మధ్య పెరుగుతున్న వైరుధ్యాలు సున్నితమైన ప్రాంతాన్ని తీవ్ర సంఘర్షణ వైపు నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# కనకదుర్గమ్మ వీరి కళ్లు తెరిపించమ్మా..!

- నివేదన వస్తున్నా నిర్లక్ష్యం వీడలేరా..
- గ్రహణం పట్టింది చంద్రుడికేగా.
- లేక వీరికి కూడా ముందే గ్రహాలు అడ్డుపడ్డాయా.
- ఈవో శీనానాయక్,చైర్మన్ రాధాకృష్ణ లే నిలువెత్తు సాక్ష్యం.
- అమ్మవారి నివేదనకు ఆగమనమని గంట మ్రోగినా.
- అవేమి పట్టనట్టు ఆలయ గోపురం పై ఉండటం.
- అది కూడా ఆలయ అధికారులు,అన్ని తెలిసిన పెద్దలు
- చెప్పలేని స్థితిలో సెక్యూరిటీ సిబ్బంది
- అందుకోసం అమ్మవారి నివేదన ఆగటం.
- ఇది అపచారమా లేక ఆలయ గ్రహచారమా
- అమ్మా దుర్గమ్మ కాస్త దారి చూపవమ్మా.
- ఆలయాలకు గ్రహణం వేడెదెన్నడో

(రామమోహన్ రెడ్డి)

పరమం పవిత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీదుర్గమల్లేశ్వర స్వామి సహిత కనకదుర్గమ్మ ఆలయం.శక్తి పీఠాలలో ఒకటి కనక దుర్గమ్మ ఆలయాన్ని భక్తులు పూజలు నిర్వహించి అమ్మ ఆశీస్సులకోసం ఆరాటపడు తుంటారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజదాని లో అతి పెద్ద పురాతన అమ్మవారి ఆలయంగా ప్రాశస్త్యం ఉంది. అటువంటి అమ్మవారి ఆలయం నిత్యం ఏదో ఒక వివాదం లో చిక్కుకుంటూ ఉంటుంది.



కేవలము పరిపాలన వైఫల్యం, అధికారుల నిర్లిప్తత, ఆధ్యాత్మిక చింతన, సనాతన ధర్మ పరిరక్షణ,హిందూ సంప్రదాయం పట్ల ఉన్న ఒకింత అలసత్వం కారణంగా ప్రముఖ ఆలయాలు వివాదాస్పదంగా మారుతూ ఉంటాయన్నాది అతిశయోక్తి కాదు. అయితే బెజవాడ కనక దుర్గమ్మ ఆలయ కార్యనిర్వాహక అధికారి ఎన్నో మరెన్నో సంస్కరణలు చేస్తూ స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తున్న కూడా ఆలయంలో ఉండే కింది స్థాయి అధికారులకు ఏమాత్రం భక్తి భావన లేకపోవడమే అనేక రకాల విమర్శలకు దారి తీస్తున్నాయని చెప్పాల్సి వస్తోంది.

2 పేజీలో..




## వైయస్ జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

» కుమారుడి వివాహా ఆహ్వాన పత్రిక అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి:

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు. వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.



## ఇండోనేషియాలో భూకంపం

జకార్తా : ఇండోనేషియాలో భూకంపం సంభవించింది. ఇండోనేషియాలోని అసే ప్రావిన్స్‌లో మంగళవారం 6.4తీవ్రతతో భూమి కంపించిందని జియోఫిజిక్స్ ఏజన్సీ తెలిపింది. భూకంప కేంద్రం 13 కి.మీ లోతులో ఉందని పేర్కొంది. సునామీ వచ్చే అవకాశం లేదని స్పష్టం చేసింది. ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.

2 లో



## ఇరాన్ వైమానిక, క్షిపణి కేంద్రాలను ధ్వంసం చేశాం

» అమెరికా సైన్యం

వాషింగ్టన్ : ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండ్ (ఐఆర్‌జిసి) పోస్టులను, వైమానిక, క్షిపణి మరియు డ్రోన్ ప్రయోగ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు అమెరికా సైన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

2 లో

## సారథి పవన్.. వారధి హనుమాన్!



- వన్యప్రాణి సంరక్షణలో సరికొత్త అధ్యాయం..రాష్ట్రంలో "ప్రాజెక్ట్ హనుమాన్" ప్రారంభం
- మంత్రి కందుల దుర్గేష్
- వన్యప్రాణి సంరక్షణ, ప్రజల భద్రత, శాస్త్రీయ పర్యవేక్షణ, సమగ్ర పరిపాలన అనే నాలుగు స్తంభాలపై "హనుమాన్" కార్యక్రమం నిలుస్తుందన్న మంత్రి దుర్గేష్
- వన్యప్రాణి నిర్వహణలో ఏపీ దేశానికే ఆదర్శం : మంత్రి కందుల దుర్గేష్

మంగళగిరి ప్రజా భూమి ప్రతినిధి : మానవ-వన్యప్రాణి సంఘర్షణలను సమర్థవంతంగా ఎదుర్కొనే లక్ష్యంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో "ప్రాజెక్ట్ హనుమాన్" (హీలింగ్ అండ్ నర్చ్యూరింగ్ యూనిట్స్ ఫర్ మానిటరింగ్, ఎయిడ్ అండ్ నర్సింగ్ ఆఫ్ వైల్డ్ లైఫ్) కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఘనంగా మంగళగిరిలో ప్రారంభించారని పర్యాటక శాఖ మంత్రి, గుంటూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మంగళవారం మంగళగిరి ఏపీఎస్పీ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... వన్యప్రాణి సంరక్షణా దినోత్సవం సందర్భంగా "హనుమాన్" కార్యక్రమం ప్రారంభం కావటం శుభసూచకమన్నారు.

2 లో



## భారతీయ క్రియేటర్ల శ్రమను దోచుకుంటున్నారు

- విజయసాయిరెడ్డి
- ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సంస్థలు మన క్రియేటర్లను దోచుకుంటున్నాయన్న విజయసాయి
- ఇన్‌స్టాగ్రామ్ ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని మండిపాటు
- మనకు ఒక స్వదేశీ సోషల్ మీడియా యాప్ ఉండాలని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

సోషల్ మీడియా వేదికలపై రాత్రింబవళ్లు శ్రమించి కంటెంట్‌ను సృష్టిస్తున్న భారతీయ క్రియేటర్లకు దక్కాల్సిన న్యాయమైన వాటా దక్కడం లేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి అంతర్జాతీయ సంస్థలు భారతీయుల ప్రతిభను తక్కువ ధరకు వాడుకుంటూ, ప్రకటనల ద్వారా వచ్చే భారీ

- మిగతా 2లో..

అశ్రుత నివాళి



మా ప్రియతమ నాయకులు,
ఆదర్శప్రాయులు
ప్రత్తిపాడు నియోజక వర్గ
టిడిపి నాయకులు
కీ.శే. పరువుల రాజా గారికి
అశ్రుత నివాళి
పరువుల రాజా వర్ధంతి సందర్భంగా నివాళితో

ఏలేశ్వరం పి.ఏ.సి.యస్ చైర్మన్
పాలక వర్గ సభ్యులు మరియు సంఘ సిబ్బంది

లింగంపర్తి పి.ఏ.సి.యస్ చైర్మన్
పాలకవర్గ సభ్యులు మరియు సంఘ సిబ్బంది

లంపకలోవ పి.ఏ.సి.యస్ చైర్మన్
పాలకవర్గ సభ్యులు మరియు సంఘ సిబ్బంది

## సంపాదకీయం

### హర్మూజ్ జలసంధి మూతతో

# ఆయిల్ తిప్పలు !



పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబీ వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హర్మూజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి.


ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మూజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది.ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మూజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హర్మూజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్‌పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం, ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హర్మూజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎల్ఎన్‌జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్ప నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ.10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. హర్మూజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర్' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హర్మూజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హర్మూజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుంద నుకోవడానికి లేదు. అందువల్ల భారత్ సంయమనంతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

# కనకదుర్గమ్మ వీరి కళ్లు తెరిపించమ్మా...!









ఇక్కడ ప్రధానంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే మార్చి మూడవ తేదీ చంద్ర గ్రహణం అని తెలుసు.గ్రహణ సమయంలో ఆగమ శాస్త్ర నిపుణుల సలహా మేరకు ఆలయం మూసివేసి గ్రహానంతరం ఆలయ శుద్ధి ,సంప్రోక్షణ తరువాత భక్తులకు దర్శన బాగ్యం కలిగించడం ఆనవాయితి. అయితే ప్రతి రోజు అమ్మవారికి నివేదన సమర్పణ అనేది కూడా అత్యంత పవిత్రమైన కార్యక్రమం.అమ్మవారికి నివేదన సమయంలో ఆలయ సిబ్బంది, అర్చకులు మాత్రమే ఆలయంలోపల ఉండటం సహజం.అన్యులేవరూ కూడా ఆఖరికి ఆలయ ఈవో కూడా అమ్మవారి నివేదన సమయంలో అనుమతి లేదన్నది కూడా అక్కడ ఆలయ అర్చకులు చెప్పుకొస్తున్నారు.అయితే ఈ మహానివేదన సమయంలో ఆలయ శిఖర భాగాన గాని ఆలయం పై బాగాన ఏ ఒక్క వ్యక్తి కూడా ఉండకూడదన్నది ఆలయ ఆచారం. అయితే అందుకు భిన్నంగా మంగళవారం అమ్మవారి నివేదన సమయంలో ఆలయ శిఖరానా ఆలయ అధికారులు మరికొంత మంది ముక్యులు ఉండటం ఆశ్చర్యం కలిగించింది.ఈ నెల అరవ తేదీ నుండీ అమ్మవారి ఆలయ మహాకుంభాభిషేకాలు ఉండటం మూలాన శిఖరం పైన ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఏ ఏర్పాట్లు ఉన్నా ఏ ముఖ్యఅతిథి వస్తున్నా ఆగమ శాస్త్ర ప్రకారం అమ్మవారి నివేదన సమయంలో ఆలయ పై భాగంలో ఎవరూ ఉండకూడదు. కానీ ఇక్కడ నివేదన సమయం అయ్యిందని గంట మ్రోగించడం కూడా జరిగింది. గ్రహణ సమయం కారణంగా ఆలయాన్ని ఉదయం పది గంటలకు దర్శనాలు నిలుపుదల చేస్తున్నామని మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నారు.అయిన అమ్మవారికి అర్చకులు మంగలవాయిద్యాల నడుమ నివేదనను తీసుక రావడమూ జరిగింది. మహా నివేదన మందిరం నుండి ప్రసాదాలు పైకి రాగానే ఆలయ శిఖరాగ్రానా ఆలయ అధికారులు మరికొందరు ఉండటం చూసి మహానివేదనను అక్కడే కొద్దీ సేపు అపి ఆలయం పై నున్న వారిని కిందకు వచ్చేలా కేకలు వేయడం జరిగింది. ఈ తతంగమంతా ఆలయ చైర్మన్ రాదా కృష్ణా, ఆలయ ఈవో శీనానాయక్ చూస్తూనే ఉండి పోవాల్సి రావడం గమనార్హం. ఆలయ భద్రత కోసం ఉన్న పోలీసులు కూడా అన్ని తెలిసినా మౌనం దాల్చిన పరిస్థితి ఏర్పడింది. ఇది గమనించిన కొంతమంది భక్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికయిన ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# సారథి పవన్..వారధి హనుమాన్!

మొదటి పేజీ తరువాయి

వన్యప్రాణి సంరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అమృత హస్తాలతో "హనుమాన్" అనే వినూత్న వన్యప్రాణి సంరక్షణ మరియు ఘర్షణ నివారణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అటవీ శాఖ వినూత్న కార్యక్రమాలకు వేదికవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏనుగుల నుంచి పంట, ప్రాణ నష్టాలను కాపాడేందుకు కర్నాటక నుంచి తెచ్చిన కుంకీ ఏనుగుల నిర్వహణ, శేషాచలం అడవుల్లో ఎర్రచందనం సంరక్షణ చర్యలు, రాజమహేంద్రవరంలో అటవీ పరిశోధన సంస్థ కార్యక్రమాలు వంటి అనేక చర్యల ద్వారా అటవీ శాఖ ప్రజలకు చేరువ చేసిన ఘనత ఉపముఖ్యమంత్రి వారిదేనని పేర్కొన్నారు. మానవ-వన్యప్రాణి ఘర్షణ తగ్గింపే లక్ష్యం మానవ జీవన విధానం, వన్యప్రాణుల మధ్య పెరుగుతున్న సంఘర్షణలను తగ్గించడానికి శాస్త్ర సాంకేతిక ఆధారిత చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వన్యప్రాణుల వల్ల పంటలు, ఆస్తులకు కలిగే నష్టాన్ని తగ్గించడంతో పాటు, అదే సమయంలో వన్యప్రాణుల సంరక్షణను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరాన్ని




తెలియజేశారు. "హనుమాన్" కార్యక్రమం ద్వారా వన్యప్రాణులను జనసంచారం నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించడం ప్రజల ప్రాణాలు, పంటలు, ఆస్తులను రక్షించడం వేగవంతమైన రెస్క్యూ రిలీఫ్ చర్యలు చేపట్టడం అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమం కేవలం అటవీ శాఖకే పరిమితం కాదని, వ్యవసాయ, పశుసంవర్ధక, పర్యాటక మరియు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదని, స్థానిక సమాజం మరియు స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములుగా చేసుకుని ముందుకు సాగుతామని చెప్పారు. ప్రజల్లో చైతన్యం అవసరం అని, మానవులు, వన్యప్రాణులు ఒకరినొకరు భయపడే పరిస్థితి రాకుండా, పరస్పర అవగాహనతో సహజీవనం చేయాలనే భావనను "హనుమాన్" కార్యక్రమం బలపరుస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల నుంచి పుట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమన్వయంతో ముందుకు సాగుతుందన్నారు. వన్యప్రాణి సంరక్షణ, ప్రజల భద్రత, శాస్త్రీయ పర్యవేక్షణ, సమగ్ర పరిపాలన అనే నాలుగు స్తంభాలపై "హనుమాన్" కార్యక్రమం నిలుస్తుందని, ఇది రాష్ట్రాన్ని వన్యప్రాణి నిర్వహణలో దేశానికి ఆదర్శంగా నిలబెడుతుందని మంత్రి కందుల దుర్గేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారతీయ క్రియేటర్ల శ్రమను దోచుకుంటున్నారు

ఆదాయాన్ని తమ జేబుల్లో వేసుకుంటున్నాయని మండిపడ్డారు. యూట్యూబ్ వంటి సంస్థలు ప్రకటనల ఆదాయంలో 55 శాతం క్రియేటర్లకు ఇస్తుండగా, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లు క్రియేటర్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. విదేశీ సంస్థలు తమ ధోరణిని మార్చుకోని పక్షంలో, భారతదేశానికే సొంతంగా ఒక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఉండాలని ఆయన ప్రతిపాదించారు. 'భారత్ టాక్సీ' లాంటి స్వదేశీ ప్రత్యామ్నాయాల మాదిరి, ఒక స్వదేశీ సోషల్ మీడియా యాప్ ఉంటే మన దేశ సంపద విదేశాలకు పోకుండా ఉండటమే కాకుండా, క్రియేటర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమస్యపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని విజయసాయి రెడ్డి కోరారు. గతంలో అశ్వినీ వైష్ణవ్ క్రియేటర్ల పక్షాన మాట్లాడిన విషయాన్ని గుర్తుచేస్తూ, వారి ఆర్థిక భద్రత, హక్కుల కోసం కఠినమైన చట్టబద్ధ నిబంధనలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ క్రియేటర్ల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వ రంగంలో లేదా స్వదేశీ భాగస్వామ్యంతో కొత్త ప్లాట్‌ఫామ్‌లను ప్రోత్సహించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ ఇండియాలో క్రియేటర్లే వెన్నెముక అని, వారి హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు.



## ఇరాన్ వైమానిక, క్షిపణి కేంద్రాలను ధ్వంసం చేశాం

భవిష్యత్తులో తాము మరిన్ని దాడులు చేపట్టనున్నామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఆ ప్రకటనలో పేర్కొంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున అమెరికా వైమానిక స్థావరంపై పెద్ద ఎత్తున డ్రోన్ మరియు క్షిపణి దాడి చేశాయని ఐఆర్ఎన్ఎలో ఇస్లామిక్ రిపబ్లిక్ ఎలైట్ ఫోర్స్ తెలిపింది. 20 డ్రోన్‌లు, మూడు క్షిపణులను ప్రయోగించారని, ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేశామని పేర్కొంది. ఇరాన్‌పై అమెరికా మరియు ఇజ్రాయిల్ దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ ప్రాంతం అంతటా టెహ్రాన్ సైన్యం కాల్పులు జరిపిన తర్వాత టెహ్రాన్‌పై తాజా దాడి జరిగిందని తెలిపింది.

## ప్రధాని మౌనం భారత్ ఖ్యాతిని దిగజారుస్తోంది



సుమారు కోటిమంది భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. "భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. ఇరాన్‌పై ఏకపక్ష దాడులు, అలాగే ఇతర మధ్యప్రాచ్య దేశాలపై ఇరాన్ దాడులను ఖండించాలి. ఘర్షణలు మరింత ఘర్షణలకు దారితీస్తాయి. చర్చలు మరియు సంయమనం శాంతికి ఏకైక మార్గం" అని అన్నారు. "భారతదేశం నైతికంగా స్పష్టంగా ఉండాలి. అంతర్జాతీయ చట్టం మరియు మానవుల ప్రాణాలను కాపాడుకోవడంలో మనం స్పష్టంగా మాట్లాడే ధైర్యం కలిగి ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమాధికారం మరియు వివాదాల శాంతియుత పరిష్కారాన్ని సూచిస్తుంది. అది స్థిరంగా ఉండాలి" అని అన్నారు. మధ్యప్రాచ్యం సంఘర్షణపై ప్రధాని మోడీ మాట్లాడాలని పునరుద్ఘాటించారు. ప్రపంచ క్రమాన్ని నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యను సమర్థిస్తారా అని ప్రధాని మోడీని నిలదీశారు.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### వడదెబ్బకు ముందే అప్రమత్తత అవసరం : గ్రామాల్లో మంచినీరు, పశుగ్రాసం ప్రణాళికలు ముఖ్యం

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ :** వేసవి రాకముందే రాష్ట్రంలో ఎండలు మండుతున్న తీరు చర్చనీయాంశం గా మారింది. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో 35 డిగ్రీల సెల్సియస్ దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంగళవారం నాడు పలు రాయలసీమ జిల్లాలతో పాటు, కోస్తా జిల్లాల్లో కూడా 35 నుండి 36 డిగ్రీల గరిష్ట ఉషోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసినప్పటికీ అత్యధిక జిల్లాల్లో సూర్య ప్రతాపమే కొనసాగింది. వాతావరణ శాఖ జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం ఈ ఏడాది మార్చి నెలలో వేసవి కాలం ప్రారంభమై మే నెలాఖరు వరకు కొనసాగాల్సి ఉండగా ఫిబ్రవరి నెలలోనే ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళనకరం. కొన్ని సంవత్సరాలు గా దేశవ్యాప్తంగా వాతావరణంలో ఈ తరహా మార్పులు కనిపిస్తున్నాయి. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం భారతదేశ చరిత్రలో అత్యంత వేడి నమోదైన సంవత్సరాల్లో ఒకటిగా నిలిచింది. ఆ సంవత్సరం మన రాష్ట్ర సగటు ఉష్ణోగ్రత సుమారు 1 నుండి 1.5 డిగ్రీల వరకు అధికంగా నమోదైనట్లు వాతావరణ విభాగ విశ్లేషణలు చెబుతున్నాయి. గత ఏడాది అనంతపురం, కర్నూలు, నంద్యాల, గుంటూరు జిల్లాలో 45 నుండి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే, మార్చి నెల మధ్యలోనో, ఏప్రిల్ ప్రారంభం నుండో మండే ఎండలు ఈ సారి ఫిబ్రవరిలోనే ప్రారంభం కావడం ముందస్తు హెచ్చరికగా భావించక తప్పదు. ఒక అధ్యయనం ప్రకారం 2010 తరువాత ప్రతి ఐదు



సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతోంది. వడ గాలుల తీవ్రత, అవి కొనసాగే కాలవ్యవధి పెరుగుతోంది. ఆ క్రమంలోనే 2024 వేసవిలో దేశవ్యాప్తంగా వడదెబ్బ కేసులు గణనీయంగా పెరిగాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాత్కాలిక గణాంకాల ప్రకారం, దేశ వ్యాప్తంగా వడదెబ్బ కారణంగా వందల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. మన రాష్ట్రంలో కూడా గత వేసవిలో వడదెబ్బ కారణంగా రెండు డజన్లకు పైగా మరణాలు నమోదైనట్లు సమాచారం. ఇటువంటి ఉత్పాతాలు కేవలం వైద్య, ఆరోగ్య పరమైన అంశాలనే కాదు. సామాజిక అసమానతల్ని కూడా బట్టబయలు చేస్తాయి. నిర్మాణరంగ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి శ్రామికులు, రోడ్లపై చిన్నా చితక పనులు చేస్తూ పొట్ట పోసుకునే కష్టజీవులే వడదెబ్బ, వేడి గాలుల బాధితుల్లో అధిక సంఖ్యలో ఉండటం ఈ వాస్తవాన్నే విదితం చేస్తోంది. ఉష్ణోగ్రతలు పెరగడం, ఫలితంగా వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకోవడమన్నది ఏటా చూస్తూనే ఉన్నాం. దీనిని అర్థం చేసుకోవడం నివారణ చర్యలు తీసుకోవడం ఇప్పుడు తప్పనిసరిగా మారిన ఒక సామాజిక బాధ్యత. ఉష్ణోగ్రతలు ఏటికేడాది వరుసగా రికార్డులు బద్దలు కొడుతూ, మరణాల సంఖ్య పెరుగుతున్నాయి. పెరిగే ఎండలు ప్రజలకు తాగునీరు, సాగునీటి అవసరాల పైనా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు తీవ్రంగా క్షీణించడం, విద్యుత్ డిమాండ్‌లో ఆకస్మిక పెరుగుదల చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇవి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తాయి. వీటిని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వం తక్షణం వేసవి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి. ఈ యాక్షన్ ప్లాన్లు కాగితాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయి వరకు అమలయ్యేలా చూడాలి. ముందస్తు హెచ్చరికలు, పనివేళల్లో మార్పులు, తాగునీటిని అందుబాటులో ఉంచడం, గ్రీన్ కవర్ పెంచడం, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు వంటి చర్యలు చిత్తశుద్ధితో అమలు చేస్తే ప్రాణ నష్టం గణనీయంగా తగ్గుతుందన్నది అనేక దేశాల్లో, కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికే నిరూపితమైన సత్యం. ప్రభుత్వం ఈ విషయమై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది. ప్రతి సంవత్సరం చోటుచేసుకుంటున్న ఈ వైపరీత్యాన్ని నిరక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడవచ్చని అంటున్నారు.

# అద్దంకి నాంచారమ్మ తల్లి జాతరలో కానిస్టేబుల్ పై దాడి



## మద్యం మత్తులో కానిస్టేబుల్ పై దాడి

అవనిగడ్డ ప్రజాభూమి ప్రతినిధి:
కానిస్టేబుల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు. కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో సోమవారం అర్ధరాత్రి కానిస్టేబుల్ పై ఇద్దరి యువకులు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు సమయంలో విశ్వనాథ పల్లి గ్రామంలో డీ జే తో వస్తున్న ఊరేగింపును డిజె సౌండ్ తగ్గించమని చెప్పిన కానిస్టేబుల్ పి వేణు స్వామి పై పిట్టలంక గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మెడ పట్టుకుని దాడి చేశారు. వెంటనే స్థానికులు, పోలీసులు ఇద్దరి యువకులను అదుపులోకి తీసుకున్నారు. పిట్టలంక గ్రామానికి చెందిన కోట మహేష్, కోట నరేష్ ఇద్దరు అన్నదమ్ములు కానిస్టేబుల్ పై ఇద్దరు కూడా దాడి చేశారు. కానిస్టేబుల్ వేణును అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వేణు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోడూరు ఎస్సై.చాణిక్య తెలిపారు.

# 16 ఆర్.అండ్.బీ శాఖ రహదారుల మరమ్మత్తులకు రూ.6.45కోట్లు సాస్కి నిధులు

## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రాష్ట్ర ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి కృతజ్ఞతలు



అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి:
నియోజకవర్గంలోని 16 ఆర్.అండ్.బీ రహదారుల అభివృద్ధి మరమ్మత్తులకు రూ.6.45 కోట్లు సాస్కి నిధులు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. చల్లపల్లి నుంచి చిట్టూర్పు ప్రధాన రహదారి మరమ్మత్తులకు రూ.కోటి పది లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. చల్లపల్లి నుంచి నడకుదురు వెళ్లే ప్రధాన రహదారి 1400 మీటర్లు మరమ్మత్తులకు రూ.70లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. కోడూరు మండలంలోని విశ్వనాధపల్లి రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలుసాలెంపాలెం రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు.నాగాయలంక మండలం కమ్మనమోలు ప్రధాన రహదారి మరమ్మత్తులకు రూ.55లక్షలు,కమ్మనమోలు నుంచి సంగమేశ్వరం రోడ్డు మరమ్మత్తులకు రూ.40లక్షలుఘంటసాల మండలం యండకుదురు రోడ్డు మరమ్మత్తులకు రూ.55లక్షలుఅవనిగడ్డ మండలం కొత్తపేట - మాచవరం రోడ్డు మరమ్మత్తులకు రూ.40లక్షలు, కోడూరు మండలం ఉల్లిపాలెం రోడ్డు మరమ్మత్తులకు రూ.40లక్షలు, కోడూరు మండలం దింటిమెరక రోడ్డు మరమ్మత్తులకు రూ.35లక్షలు, అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు, నాగాయలంక - కోడూరు రోడ్డు నుంచి పోటుమీద వెళ్లే రోడ్డు మరమ్మత్తులకు రూ.20లక్షలు మంజూరు అయినట్లు వివరించారు. నాగాయలంక మండలం సొర్లగొంది–తలగడదీవి రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు, మోపిదేవి మండలం నాగాయతిప్ప రోడ్డు మరమ్మత్తులకు రూ.10లక్షలు,ఘంటసాల మండలం చిట్టూర్పు జోడుగూడెం నుంచి ఘంటసాల వెళ్లే రోడ్డు మరమ్మత్తులకు రూ.15లక్షలు మంజూరు అయినట్లు వివరించారు.నాగాయలంక మండలం నంగేగడ్డ చోడవరం రోడ్డు మరమ్మత్తులకు రూ. 35లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వివరించారు.తమ నియోజకవర్గంలో ఆర్.అండ్.బీ రోడ్ల మరమ్మత్తులకు సాస్కి నిధులు మంజూరు చేసిన ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్చకులపై దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం

## దేవాదాయ ఆస్తులను రక్షించడంలో వైఎస్ఆర్సిపి ముందుంటుంది

## జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
అర్చకులపై దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దేవాదాయ ఆస్తుల ను రక్షించడంలో తమ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.జగ్గయ్యపేట పట్టణం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ను గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణులు, అర్చకులు కలసి తమ సమస్యలను వివరించారు. దేవాలయ ఆస్తులను రక్షించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు దేవాలయ అర్చకుల పై చేసిన దౌర్జన్యాన్ని సంఘ నాయకులను అడిగి తెలుసుకున్నారు, సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని, అదేవిధంగా దేవాలయ సంబంధిత ఆస్తులను కాపాడటంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది అని స్పష్టం చేశారు.బ్రాహ్మణ సంఘానికి గాని, అర్చకులు గాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మద్దతు తప్పకుండా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల రైతు విభాగ అధ్యక్షులు గుడిపాటి శేషగిరిరావు, గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలవ కొలను వీరాంజనేయ శర్మ, సంఘ ఉపాధ్యక్షులు పట్టణ బ్రాహ్మణ సంఘ ప్రముఖులు పిల్లల మర్రి నాగ కృష్ణ శర్మ, ప్రముఖ న్యాయవాది సంఘ న్యాయ సలహాదారు ఇవి జగన్నాధ రావు, ప్రముఖ బిజెపి సీనియర్ నేత బ్రాహ్మణ సంఘ ప్రముఖులు కీసర రాంబాబు, అర్చక సమాఖ్య నేత తిరునగరి రామకృష్ణమాచార్యులు, గాయత్రి బ్రాహ్మణ సంఘ సభ్యులు ప్రముఖులు అర్చక సమాఖ్య నేతలు పలువురు అర్చకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అర్చకులకు అండగా ఉంటాం : సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
ఆలయంలో అర్చకులపై దౌర్జన్యం ఆలయ ఆస్తుల పరిరక్షణలో తాము తమ పార్టీ అండగా ఉంటామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ను గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణులు అర్చకులు కలిసి వినతి పత్రం అందజేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని పాత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అర్చకులపై జరిగిన దౌర్జన్యాన్ని వివరిస్తూ, దేవాలయ ఆస్తులను పరిరక్షించాలని మరియు అర్చకులపై దాడి చేసిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బ్రాహ్మణ సంఘ సభ్యులు, అర్చకులు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి అర్చకులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవాలయాల పరిరక్షణ, అర్చకుల గౌరవ రక్షణ విషయంలో పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలవ కొలను వీరాంజనేయ శర్మ, సంఘ ఉపాధ్యక్షులు బ్రాహ్మణ సంఘ ప్రముఖులు పిల్లలమర్రి నాగకృష్ణ శర్మ, బ్రాహ్మణ సంఘం న్యాయ సలహాదారు ప్రముఖ న్యాయవాది ఈ వి జగన్నాధ రావు, ప్రముఖ బిజెపి నేత బ్రాహ్మణ సంఘ ప్రముఖులు కీసర రాంబాబు, అర్చక సమాఖ్య నేత తిరునగరి రామకృష్ణమాచార్యులు, తదితర అర్చక ప్రముఖులు బ్రాహ్మణ సంఘం నేతలు బ్రాహ్మణ సంఘ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళతోనే సమాజాభివృద్ధి సాధ్యం

## - ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ




ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :
మహిళల భద్రతే ప్రాధాన్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల లో భాగంగా కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం పోలీస్ యూనిట్ హాస్పిటల్ నందు మహిళా పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాలపై మెడికల్ క్యాంపు శిబిరాన్ని అదనపు ఎస్పీ బి.సత్యనారాయణ ప్రారంభించారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని దానికి ముందుగా ఈ వారోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వారికున్న ఆరోగ్య సమస్యలను పరిశీలించేందుకు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ఈ మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగిందని అడిషనల్ ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని, నిరంతర ఆరోగ్య పరీక్షలు అవసరమని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.విధులకు ఎంత ప్రాధాన్యతిస్తామో అలాగే మన ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక దృష్టి కేటాయించాలని వ్యాయామం చేస్తూ, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. రమేష్ బాబు ,సిబ్బంది పాల్గొన్నారు .

## శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కు వినతి పత్రం అందజేసిన గాయత్రి బ్రాహ్మణ సంఘ సభ్యులు, మరియు అర్చకులు

## సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్

## పట్టణంలో బ్రాహ్మణులు మరియు అర్చకుల నిరసన

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
జగ్గయ్యపేట పట్టణంలోని పాత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అర్చకులపై జరిగిన దౌర్జన్యానికి నిరసనగా, అలాగే దేవాలయ ఆస్తులను పరిరక్షించాలని, అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు, అర్చకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను వారి నివాసంలో కలసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే రాజగోపాల్ కు అర్చక బ్రాహ్మణ ప్రముఖులు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూదేవాలయ అర్చకులపై దౌర్జన్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవాలయ ఆస్తులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అర్చకుల గౌరవం, దేవాలయ పరిరక్షణకు ఎలాంటి లోటు లేకుండా కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కలవకొలను వీరాంజనేయ శర్మ, గ్రామ పురోహితులు బ్రాహ్మణ సంఘ గౌరవాధ్యక్షులు, పిల్లలమర్రి నాగ కృష్ణ శర్మ, ప్రముఖ న్యాయవాది, బ్రాహ్మణ సంఘ న్యాయ సలహాదారు, ఈ వి జగన్నాధ రావు, ప్రముఖ బిజెపి సీనియర్ నేత బ్రాహ్మణ ప్రముఖులు కీసర రాంబాబు, తదితర బ్రాహ్మణ సంఘ ప్రముఖులు , అర్చక సమాఖ్య నేత తిరునగరి రామకృష్ణమాచార్యులు, తదితర అర్చక ప్రముఖులు,పలు ఆలయాల అర్చకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

ప్రజాభూమిప్రతినిధి,మచిలీపట్నం :
మచిలీపట్నం బైపాస్ రోడ్డు లోని నారాయణపురం శివారు లో వేంచేసి ఉన్న అభయ కాళిక దేవి (పంతులు గారి దేవాలయం) నందు మంగళవారం ఉదయం పౌర్ణమి సందర్భముగా ఆలయ ప్రధాన అర్చకుడు బాబి, కొరపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 108 కలశాలతో హరిద్రం,పసుపు జలాలతో అమ్మవారికి అభిషేకం తదుపరి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అమ్మవారిని నిమ్మకాయల దండలతో అలంకరించి హారతులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.

# నేడు జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం విజయవంతం చేయండి

## ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
ఈనెల నాలుగవ తేదీ అనగా బుధవారం నాడు జనసేన పార్టీఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వంపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయ భాను తెలిపారు. పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఈ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశామని జగ్గయ్యపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంటరీ ఉద్యమి సభ్యత్వ నమోదు సమన్వయకర్త నర్సాపురం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అయిన బొమ్మిడి నారాయణ(నాయకర్) , ముఖ్యఅతిథిగా హాజరవుతారనిఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలిపారు.కావున నియోజకవర్గంలోని జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాలలో పనిచేస్తున్న మండల, గ్రామవార్డు నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, సోషల్ మీడియా సభ్యులు,జనసైనికులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.


# దివ్యాంగుల సంక్షేమం ,అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

## ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల ఎమ్మెల్యే రాజగోపాల్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
దివ్యాంగుల అభివృద్ధి మరియు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు కలసి కృతజ్ఞతలు తెలిపారు.

మంగళవారంజగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో జగ్గయ్యపేట నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నేపథ్యంలో, కూట మి ప్రభుత్వానికి దివ్యాంగులందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల సమస్యలపై వివరణాత్మక వినతిపత్రాన్ని ఎమ్మెల్యే రాజగోపాల్ కి అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమాజంలో దివ్యాంగుల హక్కులు, సౌకర్యాలు మరియు అవకాశాల విస్తరణ కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఒక దివ్యాంగుడిగా దివ్యాంగుల అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తున్న అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు ని ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, దివ్యాంగుల ప్రతి సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి కోటేశ్వరరావు , సెక్రటరీ గొనె విజయలక్ష్మి , దారావత్ రవి నాయక్ మరియు వివిధ హోదాలలో ఉన్న పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దటమే లక్ష్యం




## - భారతీయ యువశక్తి ట్రస్ట్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ
భారతీయ యువశక్తి ట్రస్ట్ మరియు సిస్కో వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో భాగంగా మార్చి 2 మరియు 3 తేదీలలో వ్యాపారం ప్రారంభించడానికి ఆసక్తి కలిగిన మహిళల కోసం స్టెప్ (స్మార్ట్ ట్రైనింగ్ ఫర్ ఎంటర్ప్రై సెస్ ప్లానింగ్ ) ప్రోగ్రాం ను వాసవ్య మహిళా మండలి, విజయవాడలో నిర్వ హించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం 67 మంది మహిళా ఆశావహ వ్యవస్థాపకులు పాల్గొన్నారు. ట్రైనర్ పి. శ్రీనివాస్ మహిళలకు క్రింది అంశాలపై సమగ్ర శిక్షణ అందించారు. బ్యాంకింగ్ అవగాహన, మార్కెటింగ్ వ్యూహాలు, స్టాక్ నిర్వహణ, అవార్డులు మరియు గుర్తింపు అవ కాశాలు ఇతర ఉపాధికర్తలతో అను సంధానం ఎగ్జిబిషన్లు మరియు నెట్వర్కింగ్ అవకాశాలు, మెంటరింగ్ ప్రాముఖ్యత, ప్రొడక్ట్ ప్రమోషన్ పద్ధతులపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా బైస్ట్ విజయవాడ క్లస్టర్ హెడ్ దుట్టా అమర్ చంద్ మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధిలో భారతీయ యువశక్తి ట్రస్ట్ ప్రధాన పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. మహిళలకు మెంటరింగ్, ప్రొడక్ట్ ప్రమోషన్స్ మరియు వ్యాపార మార్గదర్శకత్వం అందిస్తూ వారి వ్యాపారాల్లో సుస్థిర అభివృద్ధిని కల్పిస్తున్నామని తెలిపారు.18 నుండి 35 సంవత్సరాల యువత మరియు 40 సంవత్సరాల లోపు మహిళలు వ్యాపార ఆలోచన కలిగి ఉన్నా లేదా ఇప్పటికే వ్యాపారం చేస్తున్నా, తమ నూతన మరియు ప్రస్తుత వ్యాపార అభివృద్ధి కోసం భారతీయ యువశక్తి ట్రస్ట్, పైడయ్య స్ట్రీట్, లబ్బీపేట, విజయవాడ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన సూచించారు.



ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ డి.వి. కృష్ణారావు, ఫీల్డ్ ఆఫీసర్ టి. సుధీర్ పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 4, మార్చి 2026

## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద యువకుల మృతదేహాలకు నివాళి అర్పించిన బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఎఫ్‌సిఐ గోదాముల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన స్థానిక బిడి కాలనీకి చెందిన బొంతు దుర్గాప్రసాద్, షేక్ అహ్మద్, చిట్టి ఆంజనేయులు భౌతిక కాయాలను టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సందర్శించారు. ఏలూరులోని ప్రభుత్వాసుపత్రి మార్చురీ వద్ద ఉంచిన వారి మృతదేహాలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఇదేసమయంలో అక్కడ గుండెలవిసేలా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ముగ్గురి కుటుంబాల సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చంటి, వారిని ఓదార్చారు. వారి కుటుంబాల వివరాలను పూర్తిగా తెలుసుకున్నారు. వారి పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బడేటి చంటి,అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా కల్పించడమే కాకుండా తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి 10వేల రూపాయలను అందించి, వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## ఇంజనీరింగ్ విభాగంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేత



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి ఏ. అప్పలరాజు కమిషనర్‌ను కలిసి విజ్ఞాపన పత్రం సమర్పించారు. పబ్లిక్ హెల్త్ డ్రైవర్‌గా ప్రమోషన్ పొందిన పంతం వెంకటేశ్వరావుకు 2022 ఏప్రిల్ 1 నుండి బకాయిలతో కూడిన జీతం చెల్లించాలని, అలాగే అర్హులైన వారికి ట్యాప్ ఇన్స్పెక్టర్లు, ఫిట్టర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. వెంకన్న చెరువు వద్ద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌కు సంబంధించిన మరమ్మతులు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. హెవి వెహికల్ డ్రైవర్ల సీనియారిటీ జాబితా విడుదల చేయాలని కోరగా, కమిషనర్ సంబంధిత అధికారులకు సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. యూనియన్ నాయకులు కే బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు శిబిరాలకు విశేష స్పందన

-పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వం కేవలం సభ్యత్వం మాత్రమే కాకుండా బాధ్యత, నిబద్ధత, సంకల్పమని ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. మంగళవారం ఏలూరులో 50 డివిజన్లలో నిర్వహించిన సభ్యత్వ నమోదు శిబిరాలను ఆయన సందర్శించి, సభ్యత్వాలను రెన్యూవల్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజ మార్పు కోసం ముందుకు రావాలని, రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మంచి నాయకత్వం రావాలంటే మంచి ఆలోచనలతో ముందుకు వచ్చే యువత అవసరమని చెప్పారు. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సేవా భావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలపై స్పందించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు.

## జీవ వైవిధ్య పరిరక్షణకు అందరూ ముందుకు రావాలి

-కోలేటి పాల్ రమేష్

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




ప్రజలలో పర్యావరణ సమతుల్యతపై అవగాహన పెరిగి వన్యప్రాణుల పరిరక్షణను అందరి బాధ్యతగా గుర్తించినప్పుడే జీవ వైవిధ్యం ఫలవిల్లి జీవమనుగడ సాధ్యమవుతుందని గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ అన్నారు. ఆగిరిపల్లి మండలంలోని పోతవ రప్పాడు గ్రామంలో గాడ్సన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ మెడిసినల్ అండ్ అరొ మాంటిక్ ప్లాంట్స్ బోర్డు సహకారంతో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రకృతిలో ప్రతి జీవి అమూల్యమని, అడవులు మరియు వన్యజాలాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని వన్యప్రాణుల ప్రాధాన్యతపై ప్రసంగాలు, చిత్ర ప్రదర్శనలు, అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రశ్నోత్తరాలు, పోటీలు, పుస్తక పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు.

# ప్రజల మనిషి బాలయోగి...ఆయన స్థానం సుస్థిరం

## వర్ధంతి కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ప్రజల హృదయాలలో శిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ జీఎంసీ బాలయోగి అని కొత్తపేట ఎమ్మెల్యే బటారు సత్యానందరావు అన్నారు. బాలయోగి వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న జిఎంసి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ బాలయోగి కోనసీమాభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని ఆయన అందించిన సేవలతో ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్నారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కోనసీమ మారుమూల ప్రాంతంలో పుట్టిన ఆయన ఢిల్లీ పీఠంపై అత్యున్నత స్థానాన్ని సంపాదించారని, పార్లమెంట్ స్పీకర్ గా పనిచేసి అందరి మన్ననలను పొందారని, దేశానికి సేవలందించి కోనసీమ ప్రాంత వాసిగా ప్రాంతానికే గుర్తింపు తీసుకొచ్చారన్నారు. కోనసీమ వాసుల చిరకాల వాంఛ రైల్వే లైన్ సాధనకు ఆయన ఎంతో కృషి చేశారని, ఆయనే కనక జీవించి ఉంటే రైల్వే లైన్ ఏర్పాటు ఎప్పుడో జరిగిపోయేదని ఈ ప్రాంత వాసులు అనుకుంటున్నారంటే ఆయనపై నమ్మకం అలాంటిదని, అలాంటి నమ్మకాన్ని ఆయన చేసిన సేవలతో ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు హరీష్ మాధుర్ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై ప్రజలకు సేవలు అందిస్తున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా రైల్వే లైన్ సాధనకు విశేష కృషి చేస్తున్నారుని, త్వరలోనే కార్యరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిడదవోలు బస్సు ప్రమాద ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నుండి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు చౌటుప్పల్ సమీపంలో ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తక్షణమే స్పందించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రయాణికుల పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిడదవోలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరింది. చౌటుప్పల్ సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనర్‌ను బస్సు ఢీకొట్టింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనలో నిడదవోలుకు చెందిన నలుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

**మంత్రి దుర్గేష్ ఆదేశాలు - వైద్య సాయం**

ప్రమాద వార్త తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ స్థానిక అధికారులతో మాట్లాడారు. క్షతగాత్రులను వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని ఆదేశించారు. గాయపడిన ప్రయాణికులకు ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు ధృవీకరించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని మంత్రి దుర్గేష్ గారు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబాలు అధైర్య పడవద్దని, ప్రయాణికుల భద్రత విషయంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

# 55 లక్షలు వ్యయం తో ఓవర్ హెడ్ రిజర్వాయర్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం కింద రూ.55 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓవర్హెడ్ రిజర్వాయర్ (వాటర్ ట్యాంక్) నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై స్థానిక సమస్యలు, అభిప్రాయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.

కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా పెండింగ్‌లో ఉన్న గ్రామీణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మేలు చేకూర్చాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచించారు. గత ప్రభుత్వ కాలంలో అధ్వాన్నంగా మారిన రహదారులను మరమ్మతు చేయడంతో పాటు అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, ప్రభుత్వ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొవ్వలిలో"సూపర్ చెక్ ఈ - క్రాప్స్ రికార్డ్స్" కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

"సూపర్ చెక్ ఆఫ్ ఈ-క్రాప్స్ రికార్డ్స్" కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం కొవ్వలి గ్రామాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ సందర్శించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కూడా పాల్గొని గ్రామంలోని పంటల పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

రైతులు నమోదు చేసిన ఈ-క్రాప్స్ వివరాలను అధికారులు పరిశీలించి, భూసర్వే వివరాలు, పంటల నమోదు, పంటల విస్తీర్ణం వంటి అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. నమోదు చేసిన వివరాలు వాస్తవ పరిస్థితులకు సరిపోతున్నాయా లేదా అన్నదానిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, ఈ-క్రాప్స్ నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ,సరైన వివరాలు నమోదు చేయడం వల్ల ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతాయని వివరించారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, రైతులకు న్యాయం జరిగే విధంగా ఈ-క్రాప్స్ నమోదు ఖచ్చితంగా ఉండాలని, ఏ విధమైన లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని అధికారులకు సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఈ-క్రాప్స్ కీలక పాత్ర పోషిస్తుందని,అందుకే ప్రతి నమోదు పారదర్శకంగా ఉండాలని తెలిపారు.

కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## డాక్టర్ గూడూరి వైద్య సేవలు పార్టీకి బలం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అందిస్తున్న వైద్య సేవ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలాన్ని ఇస్తున్నాయని కొవ్వూరు నియోజక వర్గం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ నాయకత్వంలో పలువురు కొవ్వూరు నియోజవర్గ నాయకులు మంగళవారం విజయ భారతి చెస్ట్ ఇనిస్ట్యూట్ లో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను కలిశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించనుందని, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసే వరకు అకుంఠిత దీక్షతో తామంతా పని చేస్తామని ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తో చెప్పారు. కూటమి ప్రభుత్వ కల్లబొల్లి హామీలను ప్రజలు గుర్తించి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం అయినప్పుడే సంక్షేమం అందుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ని గెలిపించడంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేసే విధంగా తామంతా సంస్థాగతంగా కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు ప్రతినబూనారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అందిస్తున్న వైద్య సేవలు పార్టీకి ప్రజల్లో గర్వకారణంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ, కొవ్వూరు నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, ఆర్టిఐ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేశవరపు ఆదిశేషు, నాయకులు రామాయణం త్రిమూర్తులు, చాగల్లు ఎంపీటీసీ ఇంటి బాలకృష్ణ వేణి తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టు పై ఐ టి డి ఏ ముందు అంగన్వాడి సిబ్బంది ఆందోళన.

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజయవాడలో శాంతియుతంగా చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయటం హేయమైన చర్య అంటూ మంగళవారం చింతూరు ఐటిడిఏ ముందు సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు.

# నర్సాపురం-విశాఖపట్నం డైరెక్ట్ ట్రైన్స్ పునరుద్ధరించాలి





ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నర్సాపురం- విశాఖపట్నం డైరెక్ట్ ట్రైన్స్ గతంలో మాదిరిగా తిరిగి పునరుద్ధరించాలని తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలు కోరుతున్నారు. గత రెండేళ్ల క్రితం వరకు పగలు మచిలీపట్నం ఫాస్ట్ పాసింజర్, రాత్రి సింహాద్రి ఎక్స్ప్రెస్ రైళ్లు నర్సాపూర్ నుంచి విశాఖ పట్నంకు నడిపే వారు. దీంతో పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు, తూర్పుగోదావరి జిల్లా అమలాపురం, రాజోలు నియోజకవర్గం ప్రజలు వైజాగ్ వెళ్లేందుకు, అక్కడి నుంచి నరసాపురం వచ్చేందుకు సౌకర్యవంతంగా ఉండేది. గత రెండు ఏళ్ళ క్రితం డబల్ లైన్ ట్రాక్ వేసినప్పుడు నుంచి ఆ రెండు ట్రైన్లు తీసివేశారు. ఆ రెండు ట్రైన్ల స్థానాల బదులు నిడదవోలు వెళ్లి ప్లాట్ఫారం మారి వేరొక ట్రైన్ వైజాగ్ కు ఎక్కేలాగా , అదేవిధంగా భీమవరం వెళ్లి అక్కడ వైజాగ్ ట్రైన్ ఎక్కే విధంగా ఏర్పాటు చేశారు. దీంతో లగేజీ ఉన్నవారు వృద్ధులు, మహిళలకు ఏమాత్రం సౌకర్యం లేకుండా పోయింది. పాసింజర్స్ పెరిగిపోవడంతో కనీసం నిలబడేందుకు కూడా చోటు లేకుండని పరిస్థితి నెలకొంది. ఇటీవల డేటా సెంటర్, కంప్యూటర్ కంపెనీలు వైజాగ్ కు వస్తున్న నేపథ్యంలో డైరెక్ట్ ట్రైన్స్ లేకపోవడం, ఉన్న ట్రైన్స్ ని తీసేయడం దురదృష్టకరమని పలువురు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆశించిన ఇంతవరకు ఏ నాయకుడు పట్టించుకుపోవడం లేదని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఏపీలో అతిపెద్ద కార్పొరేషన్ సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం సిటీకి డైరెక్ట్ ట్రైన్స్ పునరుద్ధరించడానికి ఈ ప్రాంత కేంద్రమంత్రి భూపతిరావు శ్రీనివాస్ వర్మ, జెలవనర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రైల్వే బోర్డు కమిటీ సభ్యులు జక్కంపూడి కుమార్ కృషి చేయాలని పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**డైరెక్ట్ ట్రైన్లు తీసివేయడం గవరలు, తూర్పు కాపులకు ఇబ్బందులు:**

నరసాపురం నుంచి వైజాగ్ డైరెక్ట్ ట్రైన్స్ తీసివేయడం వల్ల ఈ ప్రాంతం నుంచి నిత్యం అనకాపల్లి, విశాఖపట్నం ప్రాంతాలకు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో స్థిరపడ్డ గవర సామాజిక వర్గం ప్రజలు వెళ్తుంటారని వారందరికీ ఈ ట్రైన్స్ లేక ఇబ్బంది పడుతున్నారని ఏపీ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అభివృద్ధి డైరెక్టర్ ఎం వి మురళి తెలిపారు. అదేవిధంగా తూర్పు కాపు సామాజిక వర్గం ప్రజలు కూడా ఎక్కువమంది విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాలనుంచి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలో స్థిరపడ్డారని వారు బంధువులు కోసం, ఉపాధి,ఉద్యోగాల కోసం వారంతా నిత్యం వైజాగ్ వెళ్లడానికి అలాగే నరసాపురం రావడానికి ఈ డైరెక్ట ట్రైన్స్ లేకపోవడం వల్ల ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు అంతా ఈ సమస్యను అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన నరసాపురం వైజాగ్ డైరెక్ట్ ట్రైన్స్ పునరుద్ధరించడానికి కృషి చేయాలని ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ మురళి ఈ సందర్భంగా కోరారు.

# డ్రైవర్లు కాదు.. వీరు మన సంస్కృతికి వారధులు!

## ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త ప్రయోగం.. రాపిడో భాగస్వామ్యంతో 'గైడ్-కమ్-డ్రైవర్' శిక్షణ

**ప్రజా భూమి ప్రతినిధి అమరావతి/విజయవాడ**

సాధారణంగా ఆటో, క్యాబ్ ఎక్కితే గమ్యస్థానానికి చేర్చడం మాత్రమే డ్రైవర్ పని. కానీ, ఇకపై విజయవాడ వీధుల్లో మీరు ఎక్కే ఆటో లేదా క్యాబ్ డ్రైవర్ మీకు కేవలం డ్రైవర్ మాత్రమే కాదు.. మన చరిత్రను వివరించే ఒక అద్భుతమైన గైడ్ కూడా! కేవలం ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే డ్రైవర్లను, మన సంస్కృతిని వివరించే 'రాయబారులుగా' మార్చడమే లక్ష్యంగా విశాఖ పార్ట్ నర్ షిప్ సమ్మిట్ వేదికగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ప్రముఖ రైడ్ హెయిలింగ్ సంస్థ 'రాపిడో'తో చేతులు కలిపి చేపట్టిన 'డ్రైవర్-కమ్-గైడ్' శిక్షణ కార్యక్రమం పర్యాటక రంగంలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది.

**సారథులే రాయబారులుగా..**

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్) చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ఫిబ్రవరి 24, 2026న విజయవాడలో ప్రారంభమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, పర్యాటకశాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటల నేతృత్వంలో రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లితో కుదిరిన ఈ ఒప్పందం ద్వారా స్థానిక డ్రైవర్లను పర్యాటక రాయబారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు రోజుల పాటు విజయవాడ ఆటోనగర్ లోని పర్యాటక శాఖ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శేషగిరి రావు, మార్కెటింగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పద్మారాణి సీలా ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో భాగంగా పర్యాటక ప్రాంతాలపై పరిజ్ఞానం కల్పించడం, సాంకేతికతతో అనుసంధానం చేస్తూ విదేశీ పర్యాటకులతో సంభాషించడానికి 'భాషిణి' యాప్, గూగుల్ ట్రాన్స్‌లేట్ వాడకంపై అవగాహన, పర్యాటకులను ఆకట్టునేలా 'జిజ్ఞాస ఆర్ట్‌వర్స్' సహకారంతో మన చారిత్రక కట్టడాల విశిష్టతను కథల రూపంలో(ప్రత్యేక స్టోరీ టెల్లింగ్ కోర్సు) ఆసక్తికరంగా వివరించేలా నైపుణ్యం కల్పించడం, బౌద్ధ సర్క్యూట్, అమరావతి, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాల చారిత్రక నేపథ్యంపై పట్టు కల్పించడం, రాష్ట్రానికి వచ్చే పర్యాటకులతో మర్యాదగా ప్రవర్తించేలా సూచనలు ఇవ్వడం, భద్రతా ప్రమాణాలు పాటించడం తదితర అంశాలపై శిక్షణ అందించారు.




**యాప్‌లో 'టూరిస్ట్ గైడ్' ఐకాన్**

శిక్షణ పూర్తి చేసుకున్న 280 మంది డ్రైవర్లను (32 క్యాబ్, 248 ఆటో డ్రైవర్లు) గుర్తించడం ఇప్పుడు పర్యాటకులకు మరింత సులభం. రాపిడో యాప్‌లో ప్రత్యేకంగా "టూరిస్ట్ గైడ్" అనే ఐకాన్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీని వల్ల పర్యాటకులు సర్టిఫైడ్ గైడ్-డ్రైవర్లను ఎంచుకుని భరోసాతో భద్రతతో కూడిన ప్రయాణం చేయవచ్చు..

**టూరిజం అంబాసిడర్లు**

"ఇన్నాళ్లు మేము కేవలం డ్రైవర్లమే, కానీ ఇప్పుడు విజయవాడను మా కళ్లతో పర్యాటకులకు చూపించే రాయబారులుగా మారాము.

**సమ్మిళిత స్ఫూర్తి.. మహిళా సారథి**

ఈ శిక్షణలో ఒక మహిళా ఆటో డ్రైవర్ ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. పర్యాటక రంగంలో మహిళా సాధికారతకు, భద్రతకు ఇది ఒక గొప్ప సంకేతంగా నిలిచింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 'స్వదేశీ దర్శన్' పథకం కింద నాగార్జునసాగర్ కోసం చేపట్టిన ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ ప్రాజెక్ట్ సాగుతోంది. మార్చి 6తో విజయవాడ పైలట్ ప్రాజెక్ట్ ముగియనుండగా, ఇక్కడ లభించిన అద్భుత స్పందనతో త్వరలోనే తిరుపతి, విశాఖపట్నం నగరాల్లో కూడా ఈ శిక్షణను విస్తరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. "అతిథి దేవో భవ" అనే భారతీయ సంప్రదాయానికి సాంకేతికతను జోడించి, డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు నింపుతూ పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కృషి అభినందనీయమని పలువురు కొనియాడుతున్నారు.

# కూటమి ప్రభుత్వాన్ని ఓటు వేసి ఆశీర్వదించండి

## నాగరాజు పేటలో రూ. 4.30 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు.

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ప్రధాన అజెండాగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఎన్నికల్లోను ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పాలకొల్లు మండలం రూరల్ గ్రామపంచాయతీ పరిధి నాగరాజ్ పేటలో రూ. 4.30 కోట్లతో నాగరాజు పేట - వెంకటాపురం ఆర్ అండ్ బి రోడ్డుకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ 2014-19 టిడిపి ప్రభుత్వం లోను, మళ్లీ కూటమి ప్రభుత్వంలోనూ పాలకొల్లు నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం లో ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని గుర్తించాలే గాని ఎటువంటి అభివృద్ధి చేయని వైసీపీకి 30 శాతం ఓటు వేసిన ప్రతి ఒక్కరు ఎందుకు వేసేమా అని ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీలోనే 10 కోట్ల వరకు అభివృద్ధి పనులు జరిగితే వైసిపి ప్రభుత్వం లో రూపాయి పని జరగలేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలోనూ, వైసిపి ప్రభుత్వం లో ఏం జరిగిందో ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో పాలకొల్లు రూరల్ తో పాటు మరో మరో ఆరు గ్రామాలను ప్రభుత్వ పటంలో నుంచే తీసేసినందున అటు పంచాయతీరాజ్ శాఖ, ఇటు మునిసిపాలిటీ పట్టించుకోలేదన్నారు. కనీసం వైసీపీలో జడ్పీ చైర్మన్గా, ఎమ్మెల్సీగా, టిటిడి బోర్డు సభ్యుడుగా, డిసిఎంఎస్ వంటి పదవులు అధిరోహించిన నాయకులు ఆ పదవులను అనుభవించారే గాని, ప్రజల గురించి అసలు పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను స్వయంగా కలిసి మళ్లీ ఆ ఆరు గ్రామాలను ప్రభుత్వ పటంలో చేర్పించడంతో పాటు అభివృద్ధి సంక్షేమానికి అవసరమైన నిధులు వచ్చేలా కృషి చేశానని, ఆ నాయకులు ఎందుకు చేయలేకపోయారో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పరుగులు పెడుతుందని, అందులో భాగంగానే 2.50 కోట్లతో విద్యుత్ సబ్స్టేషన్ తో పాటు



ఇంటింటికి సురక్షిత తాగునీరు అందించేందుకు 60 కోట్లతో తాగునీటి పథకం పనులకు, రోడ్లు డ్రైన్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. గ్రామానికి వెళ్లే మొదట్లో నర్సాపురం ప్రధానకాలపై 12 కోట్లతో వంతెన నిర్మాణానికి ఈనెలాగోలాగా శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. నాగరాజు పేట వంతెన, ఎర్ర వంతెనలకు 25 లక్షల తో మరమత్తు పనులు చేపడుతున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడ్ని, పనిచేయని ప్రభుత్వాన్ని నాయకుడిని ఒకే లాగా చూడకూడదని మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని మరో 15 ఏళ్లపాటు కొనసాగేలా దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, టిడిపి పాలకొల్లు మండల అధ్యక్షుడు పాముల రజిని కుమార్, కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ధి,యర్రంశెట్టి పద్మారావు, పెనుమత్స రాంబద్ర రాజు, కలిదిండి రామచంద్ర రాజు, పెనుమత్స సాయిరాజు, పెనుమత్స శ్రీనివాసరాజు, , దిండి లక్ష్మణ్, అంబటి శేషగిరి , పాశ ర్ల సింహాచలం, పాశర్ల వెంకటరమణ శ్రీను, పెనుమత్స సత్యనారాయణ రాజు , ఇంటి శ్రీరాముడు, పోతుల సూరిబాబు, పీతల శ్రీను అధికారులు బి వి రమణ,డి పద్మాజీ రావు, వివి రమణ, సురేష్ బాబు,మూర్తి,ఎల్ శ్రీనివాస్ రావు,గ్రామ ప్రజలు డ్వాక్రా మహిళలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మై టిడిపి యాప్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజా భూమి ప్రతినిధి - చింతూరు**

టిడిపి యాప్ పోస్టర్ను చింతూరు తెలుగు దేశం మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ యాప్ ను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని దాని వలన పార్టీ ప్రచారాలు క్షణంలో ప్రజల్లోకి వెళ్లి అందుతాయని మై టిడిపి యాప్ ప్రచార కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది అన్నారు. రాష్ట్రస్థాయి నుండి బూతు స్థాయి వరకు జరిగే పార్టీ కార్యక్రమాలు అధికారిక ప్రకటనలో కీలక సూచనలు కార్యకర్తలకు వేగంగా చేరవేయడమే లక్ష్యంగా ఈ యాప్ను రూపొందించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ప్రతి టిడిపి కుటుంబ సభ్యుడు తన స్మార్ట్ ఫోన్‌లో ఈ యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని సాంకేతికతను వినియోగించుకుంటే పార్టీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు స్కాన్ చేసి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు రాజు పాల్గొన్నారు.

# బరువు' పెరిగితే... ఆయుష్షు తరిగినట్లే!



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

ప్రపంచ ఒబెసిటీ దినోత్సవం సందర్భంగా వెలువడుతున్న తాజా గణాంకాలు గంభీర హెచ్చరికలుగా మారాయి. ఒకప్పుడు అభివృద్ధి చెందిన దేశాలకు పరిమితమైన ఊబకాయం (ఒబెసిటీ), ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో, ముఖ్యంగా భారతదేశంలో అన్ని వయసుల వారిలో వేగంగా పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 1 బిలియన్ మందికి పైగా ఊబకాయంతో బాధపడుతున్నారు. 2035 నాటికి ప్రపంచ జనాభాలో సగం మంది (సుమారు 4 బిలియన్ మంది) అధిక బరువు లేదా ఊబకాయంతో ఉండవచ్చని అంచనాలు చెబుతున్నాయి. ఒబెసిటీ కేవలం రూపురేఖల సమస్య కాదు; ఇది శరీరాన్ని లోపల నుంచి దెబ్బతీసే దీర్ఘకాలిక జీవనశైలి వ్యాధి. మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్, ఫ్యాటీ లివర్, కిడ్నీ సమస్యలు, కొన్ని క్యాన్సర్లకు ఇది ప్రధాన ప్రమాద కారకం. ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలోపం, అధిక స్క్రీన్ టైమ్, మానసిక ఒత్తిడి వంటి ఆధునిక జీవనశైలి మార్పులు ఇందుకు ప్రధాన కారణాలుగా గుర్తించబడ్డాయి. రాత్రిపూట ఆలస్యంగా భోజనం, జంక్ ఫుడ్ అధిక వినియోగం, కూర్చునే జీవనశైలి ఈ సమస్యను మరింత తీవ్రమం చేస్తున్నాయి. సమతుల ఆహారం, రోజుకు కనీసం 30 నిమిషాల శారీరక వ్యాయామం, సరిపడా నిద్ర (7-9 గంటలు), ఒత్తిడి నియంత్రణ వంటివి ఊబకాయ నియంత్రణకు పునాది. ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్ పదార్థాలు ఎక్కువగా ఉండాలి. చక్కెర, ఉప్పు, ప్రాసెస్డ్ ఆహారాలు, తీపి పానీయాలు తగ్గించాలి. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం, 6 నెలల్లో శరీర బరువులో 5-10% తగ్గితే మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. తీవ్ర ఊబకాయం ఉన్నవారికి కొన్ని ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఎండోస్కోపీ ద్వారా కడుపులో బెలూన్ పెట్టడం లేదా ఎండోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రోప్లాస్టీ వంటి పద్ధతులు కోతలు లేకుండా కడుపు పరిమాణాన్ని తగ్గిస్తాయి. మరింత తీవ్రమైన సందర్భాల్లో బేరియాట్రిక్ శస్త్రచికిత్సలు (లాపరోస్కోపిక్ స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ వంటివి) శాశ్వతంగా బరువు తగ్గడానికి సహాయపడతాయి. అయితే, ఏ చికిత్స అయినా వైద్యుల సలహాతోనే చేయాలి. సరైన ఆహారం, వ్యాయామం, జీవనశైలి మార్పులు లేకుండా దీర్ఘకాలిక ఫలితాలు రావు. ఊబకాయం చిన్న సమస్య కాదు, నిశ్శబ్దంగా ప్రాణాలను తీసే ముప్పు. దీనికి శాశ్వత పరిష్కారం మాత్రలు లేదా శస్త్రచికిత్సలు కాదు; జీవనశైలి మార్పులే అసలు ఆయుధం. ఈ రోజు అలవాట్లు మార్చకపోతే, రేపటి అనారోగ్యం తప్పదు.



\- డా. గౌతమ్ బుడుమూరి, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్

# సైన్స్ ఫెయిర్‌లతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## ఆదిత్యాలో ఆకట్టుకున్న ఇన్నోవియా సైన్స్ ఫెయిర్

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో సైన్స్ ఫెయిర్‌ల పాత్ర కీలకమని ప్రముఖ ఫిజిక్స్ ఉపాధ్యాయులు బెహరా మూర్తి పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అమలాపురం, కామనగరువు ఆదిత్య స్కూలులో రెండు రోజులపాటు నిర్వహించిన "ఇన్నోవియా సైన్స్ ఫెయిర్" కార్యక్రమం విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచింది. ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ అకాడమిక్ ఉత్సవం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ సైన్స్ ఫెయిర్‌లో వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 250కి పైగా సైన్స్, గణితం, సోషల్ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న ఆలోచన, పరిశోధన, సాంకేతిక అవగాహన సందర్శకులను ఆకట్టుకుంది. విద్యార్థుల కృషి, వినూత్న ఆవిష్కరణలు ప్రతిచోటా స్పష్టంగా కనిపించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెహరా మూర్తి మాట్లాడుతూ సైన్స్ అనేది కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా ఆధునిక జీవితానికి మూలస్తంభమని చెప్పారు. భారతదేశ అభివృద్ధి, సాంకేతిక పురోగతికి శాస్త్ర విజ్ఞానం శక్తివంతమైన సాధనమని వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్‌కేబీఆర్ కళాశాల బయాలజీ లెక్చరర్ ఏ. రవీంద్ర, ఫిజిక్స్ లెక్చరర్ జి.ఏ. శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించారు. ప్రదర్శించిన నమూనాల్లో పవర్ వైర్లెస్ పవర్ ట్రాన్స్‌మిషన్, సోలార్ సిస్టమ్ నమూనా, గణిత ప్రాజెక్ట్ థీమ్‌లు, ఫిజిక్స్ థీమ్‌లు, స్పోర్ట్స్ థీమ్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రూపొందించిన పరికరాలు ఒకదానిని మించి మరొకటి ఉండటంతో విజేతల ఎంపిక కఠినంగా మారిందని అతిథులు పేర్కొన్నారు. బహుమతి ప్రధానోత్సవ సభలో ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ లేని ఆధునిక ప్రపంచాన్ని ఊహించడం అసాధ్యమని స్పష్టం చేశారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలనుప్రోత్సహించారు. వారి సమక్షంలో విజేతలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందిస్తూ ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ చలపతిరావు, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధలు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా, ఇన్నోవియా సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో ఉన్న ఆవిష్కరణ శక్తిని వెలికితీసి, శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించి విజయ వంతమైన విద్యా వేడుకగా నిలిచింది.

# ఘనంగా లోకసభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి వర్ధంతి

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**



కోనసీమ అభివృద్ధి పథంలో నడిపించిన లోకసభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి 24 వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పట్టణమలోని నల్ల వంతెన సమీపంలోని బాలయోగి ఘాట్ లో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఎంపీ హరీష్ బాలయోగి నివాసంలో పూజా కార్య క్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమం ముగించుకున్న అనంతరం నివాసం వద్ద నుండి ఎంపీ హరీష్ ర్యాలీగా ఘాట్ కు చేరుకున్నారు. ఘాట్ లోని బాలయోగి విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. జీఎంసీ బాలయోగి వర్ధంతిని పురాషరించు కుని అమలాపురంలోని బాలయోగి ఘాట్ లో పలువురు నేతలు మాట్లాడుతూ బాలయోగి దేశానికి మరియు కోనసీమకు చేసిన సేవలను గుర్తుచేశారు. ఘాట్ లో నివాళులు అర్పించిన వారిలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, ప్రధాన కార్యదర్శి గంధం పల్లం రాజు, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,రాజోలు టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య,మాజీ ఎమ్మెల్యేలు చెల్లి వివేకానంద, చిల్లా జగదీశ్వరి,అయ్యాజీ వేమా,అల్లాడ సోంబాబు,మార్కెట్ కమిటీ చైర్మెన్ లు చిట్టూరి శ్రీవాస్,కేతా లక్ష్మి,చిక్కాల గణేష్, దేశంశెట్టిలక్ష్మీనారాయణమట్టపర్తి భారతి, భాజపా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, నల్లా పవన్, కల్వకోలను తాతాజీ, ఏడిద శ్రీను, మోకా సుబ్బారావు తదితరులు ఉన్నారు.

**ఉచిత మెగా వైద్య శిబిరంలో..** రాజమండ్రి కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ వారిచే ఎంపీ హరీష్ బాలయోగి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. సుమారు 600 వందల మంది వరకూ ప్రముఖ వైద్య నిపుణు లచే గుండె మరియు నరాల సమస్యలు, ఎముకలు మరియు మోకాళ్ల నొప్పులు, శ్వాస సంబంధిత సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలు, కంటి పరీక్షలు, పిల్లల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈకో, ఈసీజీ, బిపీ, మరియు షుగర్ వంటి పరీక్షలు అక్కడే చేశారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు,

# రావులపాలెంలో అంగన్వాడీ కార్యకర్తల ధర్నా

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



అక్రమ అరెస్టులతో అంగన్వాడీ కార్యకర్తల ఉద్యమాలను అణచివేయలేరని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొత్తపేట ప్రాజెక్టు నాయకులు పి. వెంకటలక్ష్మి, ఆర్.ఇందిర అన్నారు. విజయవాడలో శాంతియుతంగా అంగన్వాడీ సంఘం నాయకులు చేపట్టిన దీక్షలను భగ్నం చేసి అర్ధరాత్రి అరెస్టులు చేయడం దుర్మార్గ చర్య అని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ నేతల అరెస్టులను నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కనీస వేతనం అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ తో అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ఉద్యమాన్ని ప్రభుత్వం నిరంకుశంగా అణగదొక్కాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, అరెస్టు చేసిన అంగన్వాడీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. సూర్యకళ, వై.ఈ.రాణి, జి. వీరవేణి, సత్యవేణి, రూపావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహంగా హోలీ పండుగ

**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

మండలంలో హోలీ పండుగను గ్రామ గ్రామాన వీధి వీధిలో శుక్రవారం హోలీ పండుగను మండల ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నా, పెద్దా ముఖ్యంగా యువత ఒకరిమీద ఒకరు రంగులు వేసుకొని, చెడును పారద్రోలి మంచిని స్వాగతిస్తూ ఈ హోలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. హోలీ అనేది రంగులు, ప్రేమ వసంతాల పండుగగా ప్రసిద్ధి. ముఖ్యమైన హిందూ పండుగ ఇది, రాధా మరియు కృష్ణ దేవతల యొక్క శాశ్వతమైన మరియు దైవిక ప్రేమను జరుపుకుంటుంది. ఈ రోజు చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. ఇది హిరణ్యకశికుని పై నరసింహునిగా విష్ణువు సాధించిన విజయాన్ని కూడా గుర్తుచేస్తుంది. మొత్తం మీద హోలీ పండుగను మండల ప్రజలు సంతోషభరితంగా రంగులు చల్లుకొని జరుపుకున్నారు.



ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
బుధవారం 04 మార్చి 2025

# సమయపాలన సరే ... సాంకేతిక సమస్యలను పరిష్కరించండి : ఎస్ టి యు




ప్రజాభూమి ,ఎన్ పి కుంట

సాంకేతిక సమస్యలను పరిష్కరించకుండా ఉపాధ్యాయుల హాజరు నిబంధనలను పాఠశాల విద్యా శాఖ కఠినతరం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్టియు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు రకరకాల బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయున్ని గంటల తరబడి బోధనకు దూరం చేస్తూ సమయపాలన పాటించాలనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఉపాధ్యాయుడు సమయానికి పాఠశాలకు హాజరైన చాలా సందర్భాలలో ఫేషియల్ యాప్ పనిచేయక మొరాయిస్తున్నదని దానికి ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో నెట్వర్క్ సమస్య తీవ్రంగా వేధిస్తున్నదని ఉపాధ్యాయుడు సమయానికి హాజరైన ఫేషియల్ అటెండెన్స్ సమయానికి వేయలేకపోతున్నారని తెలిపారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించకుండా మీరు సమయపాలన పాటించాల్సిందే అనడం ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేయడమేనని ఇలాంటి చర్యలను సంఘ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఒకవైపు సాంకేతిక సమస్యలు, తీవ్ర నెట్వర్క్ సమస్యలతో ఫేషియల్ యాప్ సుడిగుండంలా తిరుగుతుంటే మరోవైపు ప్రభుత్వం ఉపాధ్యాయులను మానసిక వేదనకు గురి చేస్తూ ఉదయం 9 గంటల తరువాత వస్తే ఆలస్యంగా (లేట్ ఇన్) పరిగణిస్తా మని, ఉదయం సెలవు పెట్టి మధ్యాహ్నం పాఠ శాలకు వచ్చేవారు ఒంటి గంట లోపు రావాలని, ఆ తర్వాత హాజరు నమోదు చేస్తే లేట్ఇన్ గా పరిగణిస్తామని, ఉదయం పాఠశాలకు హాజరై, మధ్యాహ్నం సెలవు పెట్టినవారు 12.30 గంటల కంటే ముందుగా ఔట్ టైం నమోదు చేస్తే ముందుగా వెళ్లిపోయినట్లు పరిగణిస్తామని, ప్రాథమిక పాఠశాలల్లో సాయంత్రం 3.30 గంటల కంటే ఒక నిమిషం ముందు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశా లల్లో సాయంత్రం 4 గంటల కంటే ఒక్క నిమిషం ముందు ఔట్ టైం నమోదు చేసినా అది ఏర్లీ ఔట్ గా పరిగణిస్తామని,ఎవరైనా ఉదయం ఇన్ టైం నమోదు చేసి, ఔట్ టైం నమోదు చేయకపోతే.. ఉదయం హాజరు నమోదు చేసిన వెంటనే పాఠశాల ప్రాంగణాన్ని విడిచి వెళ్లి పోయినట్లుగా పరిగణిస్తామని నిబంధనలు కఠిన తరం చేయడం మంచి పరిణామం కాదని తెలిపారు. హక్కుల కోసం, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టిన ప్రతిసారి తీవ్ర మానసిక వేదనకు, ఒత్తిడికి గురి చేసే ఇలాంటి చర్యలు ప్రభుత్వాలకు పరిపాటిగా మారాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేసే చర్యలు మానుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తానని తెలిపారు.

## కిమ్స్ సవేరాలో చికిత్స పొందుతున్న హనుమంతరాయి చౌదరినీ పరామర్శించిన ఎంపీ అంబిక



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి అనారోగ్యంతో అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్‌లో ఐసీయూలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ. మంగళవారం రాంనగర్ లో కిమ్స్ సవేరా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న హనుమంతరాయ చౌదరి ఆరోగ్య పరిస్థితిని వారి కుమారుడు మారుతీ చౌదరిని, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పెద్దాయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాన్నారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, రవికుమార్, బందోకు రాజ పాల్గొన్నారు.

## 6న ఎమ్మెల్యే బాలకృష్ణచే ఇఫ్తార్ విందు


### -అల్ హిలాల్ లో ప్రత్యేక ఏర్పాట్లకు టిడిపి నిర్ణయం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో స్థానిక ఆల్ హిలాల్ మైదానంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించాలని టిడిపి నేతలు నిర్ణయించారు. ఇందులో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టిడిపి నేతలు, మైనార్టీ విభాగం నాయకులు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో పట్టణంలో ముస్లింలకు ఈ నెల 6వ తేదీన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇఫ్తార్ విందు ఇవ్వనున్నారని, అందులో భాగంగా ఈసారి కూడా పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొనాలని కోరారు. అలాగే టీడీపీ ఉమ్మడి కూటమి సభ్యులు ప్రత్యేకంగా హిందూపురం మైనార్టీ నాయకులు అన్ని మసీదులకు ఆహ్వాన లేఖను పంపి ముస్లింలు హాజరయ్యే విధానంగా చూడాలని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసుకొని ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, జామియా మసీద్ ముత్తు వల్లి అస్లాం, కౌన్సిలర్లు ఇర్షాద్, రాఘవేంద్ర, హాజ్ కమిటీ సభ్యులు డైమండ్ బాబా, మైనార్టీ అధ్యక్షులు అన్వర్ ఖాన్, రోడ్డు భవనాలు కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, టీడీపీ నాయకులు అంజాద్, సింగిరెడ్డిపల్లి బాబా, ఇందాద్, అమీన్, దాదాఖాన్, ఫాజిల్, జబీవుల్లా, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సెప్టేజ్ క్రింద జిల్లా అభివృద్ధికి నిధులు మంజూరు ఎంపీ అంబిక




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజ్ఞప్తి మేరకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో అనంతపురం జిల్లాలో తాగునీటి, సెప్టేజ్ అభివృద్ధికి రూ.736.27 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఎంపీ అంబిక మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని పట్టణ, స్థానిక సంస్థల యు ఎల్ బి ఎస్ పరిధిలో తాగునీటి సరఫరా సెప్టేజ్ పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమృత్ 2.0, ఏఐఐబి పథకాల కింద రూ.736.27 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎంపీ అంబికా తెలియజేశారు. జిల్లాలోని అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం పట్టణాలకు కలిపి మొత్తం రూ.736.27 కోట్లు వ్యయంతో తాగునీటి సరఫరా డబ్ల్యూ ఎస్ సెప్టేజ్ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పథకాల వివరాలు అమృత్ 2.0 కింద రూ.305.60 కోట్లు మంజూరయ్యాయిన్నారు. ఏ ఐ ఐ బి కింద రూ.430.67 కోట్లు మంజూరయ్యాయిన్నారు. పట్టణాల వారీగా ముఖ్య ప్రాజెక్ట్ వ్యయాలు అనంతపురం రూ.107.71 కోట్లు, తాడిపత్రి రూ.77.35 కోట్లు, గుంతకల్లు రూ.42.12 కోట్లు, రాయదుర్గం రూ.78.42 కోట్లు, గుత్తి రూ.250.93 కోట్లు, కళ్యాణదుర్గం రూ.179.74 కోట్లు ఈ ప్రాజెక్టుల ద్వారా పట్టణాలలో శుద్ధమైన తాగునీటి సరఫరా మెరుగుపడటంతో పాటు మురుగు నీటి నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అభివృద్ధి చేయనున్నారు. ఏప్రిల్ 2026 నుండి పనులు ప్రారంభం కానున్నాయని ఎంపీ అంబిక తెలిపారు. అనంతపురం జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి, ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టులు మైలురాయిగా నిలుస్తాయని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. జిల్లాలోని అన్ని పట్టణాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం

### - డా. నర్రెడ్డి తులసి రెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు.

భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానమని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నర్రెడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పుట్లూరు మండలం కొండుగారి కుంట గ్రామంలో గత 20 రోజులుగా భాగవత భక్త సమాజం దంతలపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ భాగవతులు రామకంచిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ ఉన్నప్పటికీ అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. అలాంటి సమయంలో ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలుగా, ఆధ్యాత్మిక ప్రవచనాలు మార్గదర్శకాలుగా నిలుస్తాయని చెప్పారు. సమాజానికి నిత్య దిక్సూచికలైన పురాణాలు, ఇతిహాసాలు మనిషికి ధార్మిక విలువలను బోధిస్తాయని వివరించారు. రామాయణం ఆదర్శ శాస్త్రం, మహాభారతం ధర్మ శాస్త్రం కాగా మహాభాగవతం మోక్ష శాస్త్రమని పేర్కొన్నారు. మహాభాగవతాన్ని సంస్కృతంలో వ్యాసమహర్షి రచించగా, దానిని తెలుగులో భక్తకవి బమ్మెర పోతన ఆంధ్రీకరించారని తెలిపారు. శ్రీమహావిష్ణువు దశావతారాల వైభవాన్ని, ధ్రువుడు, ప్రహ్లాదుడు, అంబరీశుడు, ముచికుందుడు, కుచేలుడు వంటి భాగవతుల గాథలను మహాభాగవతం ద్వారా తెలుసుకోవచ్చున్నారు. భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో వారం రోజుల పాటు చదివినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ గౌరవాధ్యక్షుడు పత్తిపాటి చినసుబ్బయ్య, పొత్తూరి వెంకటనాయుడు, మొలకల వెంకటరమణ, బోనాల చిన్నబయన్న, ఉపాధ్యక్షులు కేసనపల్లి నరేంద్రనాయుడు, మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, భాగవతులు తిమ్మయ్య చౌదరి, గోపాలకృష్ణ, శివనాగిరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ పాల్గొన్నారు.

# అంగన్వాడీలను అడ్డుకోవడం తగదు

### -ప్రభుత్వం తీరు మారకపోతే ఆందోళనలు ఉధృతం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం చర్యలకు దిగడం సమంజసం కాదని సిఐటియూ నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ లో వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి రాము మాట్లాడుతూ, అంగన్వాడి కార్మిక సమస్యలపైన విజయవాడ అలంకార్ సెంటర్ లో శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి కార్మికుల పైన తెల్లవారుజామున 5 గంటల సమయంలో ప్రభుత్వం ఆదేశాలతో పోలీసులు మహిళలపై విరుచుకుపడి విచక్షణా రహితంగా దాడి చేశారని ఖండించారు. పోలీసుల చర్యల కారణంగా ఏపీ రాష్ట్ర అంగన్వాడి నాయకురాళ్ళు బేబీరాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరామమ్మ తీవ్ర గాయాలకు గురైనట్లు ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడి కార్మిక సమస్యలపై గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వానికి అనేకసార్లు వినతిపత్రాల ద్వారా వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వమొండి వైఖరికి నిరసనగా గత నెల 24, 25వ తేదీల్లో దీక్షలు, అలాగే జిల్లాలో పిడి కార్యాలయాల వద్ద దీక్షలో నిరసనలు తెలపడంతో పాటు మార్చి 2 తేదీన చలో విజయవాడ నిర్వహించడం జరిగిందన్నారు. విజయవాడ అలంకార్ సెంటర్లో శాంతితంగా ధర్నా చేస్తుంటే పోలీసులు దౌర్జన్యంతో అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు చేయాలని లేదా గుజరాత్ కోర్టు చెప్పిన ప్రకారం కనీస వేతనం కింద వర్కర్ కు రూ. 24,800, హెల్పర్ కు రూ. 21,400 అమలు చేయాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడి కార్మికులు 42 రోజులు చారిత్రాత్మక సమ్మె చేసినప్పుడు ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు, గల్లీ లీడర్ వరకు మద్దతు ఇచ్చి మా ప్రభుత్వాన్ని గెలిపిస్తే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి అంగన్వాడీలపై దాడులు చేయడం, నిరసన కార్యక్రమాలని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే అంగన్వాడి కార్మిక సమస్యలు పరిష్కరించాలని లేదంటే భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ప్రాజెక్టు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శోభమ్మ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ, అంగన్వాడి ప్రాజెక్టు సెక్టార్ లీడర్స్ విజయలక్ష్మి, వరలక్ష్మి, భాగ్యమ్మ, సునీత, వెంకట నరసమ్మ, ధనలక్ష్మి, శ్యామల, శాంతమ్మ, లేపాక్షి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టింగులు పెడితే ఉక్కు పాదం

### -మత విద్వేషాలు సృష్టించిన వారిపై రౌడీషీట్ - -సోషల్ మీడియా అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలి -జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్లు పెట్టే వారిపై ఉక్కు పాదం మోపుతామని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. ఇటీవల హిందూపురంలో చోటు చేసుకున్న అంశాలపై తీవ్రంగా పరిగణించిన ఎస్పీ ఆయా అంశాలపై స్థానిక పోలీసు అధికారులతో చర్చించారు. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ మహేష్ తో కలిసి మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూపురంలో నిర్వహించిన ర్యాలీ ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వ్యక్తులపై పోలీసుల ఉక్కుపాదం మోపుతామన్నారు. ఇందులో భాగంగా ఇద్దరు యువకులు అరెస్టు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. దీనికి తోడు సామాజిక మధ్యమంలో మతఘర్షణలో రెచ్చగొట్టేలా పోస్టులు ఫార్వార్డ్ చేసిన మరో ఆరుగురికి 41 ఏ నోటీసులు అందజేసి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. దీనికి తోడు 8 మందిపై రౌడీషీట్లు తెరవనున్నట్లు తెలిపారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పీడి యాక్ట్ తో పాటు నగర బహిష్కరణ తప్పదని స్పష్టం చేశారు. ప్రశాంతంగా ఉన్న హిందూపురంలో కులాలు, మతాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే భవిష్యత్తులో ఉద్యోగాలకు వెళ్లే సమయంలో పోలీసు శాఖ నుండి ఎన్ఓసి ఉండదని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమం ఖాతాలలో ఎటువంటి పోస్టులు వచ్చినా అడ్మిన్ గా ఉన్నవారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. యువత సామాజిక మాధ్యమం వినియోగించడంలో దుర్వినియోగం చేస్తున్నట్లు తెలిస్తే తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఎస్పీ సూచించారు. అన్ని కులాలు, మతాల ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత జీవనం సాగించాలని, ఎవరి మత విశ్వాసాలను మరొకరు తక్కువ చేసి చూపరాదని తెలిపారు. చేతిలో మొబైల్ ఫోన్ , ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అందుబాటులో ఉందని ఇష్టం వచ్చినట్లు సామాజిక మాధ్యమాన్ని దుర్వినియోగం చేస్తూ కులాలు, మతాలు మధ్య చిచ్చు పెట్టేలా పోస్టులను పెడితే తాట తీస్తామని ఘాటుగా హెచ్చరించారు. ఒక్కసారి కేసులు నమోదైతే భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. దేశ సరిహద్దుల్లో అన్ని కులాలు, మతాలకు చెందినవారు ప్రాణాలను ఫణంగా పెట్టి దేశాన్ని కాపాడుతుంటే సామాజిక మాధ్యమాన్ని దుర్వినియోగం చేస్త ఇలా చిచ్చు పెట్టడం మంచిది కాదన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా ఎటువంటి ర్యాలీలు నిర్వహించాలన్నా పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరి అని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం యువతతో సమావేశం నిర్వహించి సత్ప్రవర్తనతో మంచి మార్గంలో నడవాలని యువతకు సూచించారు. ఈ సమావేశంలో సిఐ లు, రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులు, జనార్ధన్, అబ్దుల్ కరీం, ఎస్సైలు పాల్గొన్నారు.

# మహిళల భద్రత అందరి బాధ్యత

### -రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం -రక్తదానం ప్రాణదానంతో సమానం

### అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, ఎస్పీ సతీష్ కుమార్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజంలోని మహిళలకు భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ అదనపు జిల్లా జడ్జి కం పల్లె శైలజ, శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి మహిళను గౌరవిస్తూ వారికి భద్రత పై భరోసా ఇవ్వాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మధుర మీనాక్షి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎడిజే, ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ తో పాటు సిఐలు, ఎస్సైలు, పోలీసులు వందమందికి పైగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదాతలను అదనపు జిల్లా జడ్జి తోపాటు ఎస్పీ అభినందించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం న్యాయమూర్తి శైలజ మాట్లాడుతూ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదే విధంగా రక్తహీనత సమస్యతో ఎక్కువగా మహిళలు, చిన్నపిల్లలు ఇబ్బంది పడుతుంటారని తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, మహిళల భద్రత మనందరి బాధ్యత గా భావించేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని హిందూపురం, పెనుకొండ, మడకశిర ప్రభుత్వ ఆసుపత్రులకు అందజేస్తామని తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, అటువంటి అపోహలు ఉంటే వీడాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం అందుబాటులో ఉంటే ఆ వ్యక్తి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అలాగే ఏవైనా అత్యవసర ఆపరేషన్లు, మహిళలకు ప్రసవం సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదాతలకు పోలీసు శాఖ తరపున వారి సేవలను ప్రశంసిస్తూ సర్టిఫికెట్లను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సర్టిఫికెట్ పొందడం వల్ల రక్త దానం చేసిన వారు ఆసుపత్రులలో చేరితే వారికి ఉచితంగా రక్తం అందజేస్తారన్నారు. అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రులలో నామమాత్రపు చార్జీలు మాత్రమే వసూలు చేసి రక్తం అందజేస్తారని తెలిపారు. మహిళల భద్రత మనందరి బాధ్యత అని భావించి మహిళలను ఏ విధంగా గౌరవించాలో, మహిళల పట్ల జరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా చేపడతామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహేష్, సిఐలు ఆంజనేయులు, కరీం, జనార్ధన్, రాజగోపాల్ నాయుడు, ప్రభుత్వ వైద్యులు యువత తదితరులకు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలలు జైలు శిక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్

చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల సాధారణ జైలుశిక్ష విధిస్తూ స్థానిక ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య మంగళవారం తీర్పు చెప్పారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బి. లక్ష్మీనారాయణ అనే వ్యక్తి వై.ఎల్.శ్రీనివాసులు నుండి రూ.8 లక్షలు అప్పు తీసుకున్నాడు. వడ్డీతోపాటు రూ.8.80 లక్షలకు లక్ష్మీనారాయణ శ్రీనివాసులుకు 2023 మార్చి 30వ తేదీన చెక్ జారీ చేశారు. సంబంధిత చెక్కును శ్రీనివాసులు బ్యాంకులో జమ చేయగా బౌన్స్ కావడంతో కోర్టులో కేసు దాఖలు చేశారు. సంబంధిత కేసు విచారణకు ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి రమణయ్య నేరం రుజువు కావడంతో నిందితుడికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష తోపాటు రూ.8.80 లక్షలను రెండు నెలల లోపు చెల్లించాలని లేనిపక్షంలో మరో రెండు నెలల పాటు సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు. కాగా నిందితుడు తదుపరి అప్పీలు వెళ్లే నిమిత్తం సస్పెన్స్ ఆఫ్ సెంటెన్స్ కింద బెయిల్ దరఖాస్తు చేయగా న్యాయమూర్తి సమ్మతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# భద్రతే భవిష్యత్తుకు బలమైన పునాది


## జాతీయ భద్రతా దినోత్సవం -- అవగాహనతోనే ప్రమాదాల నివారణ, బాధ్యతతోనే సురక్షిత భారత్ నిర్మాణం

ప్రజా భూమి తొండూరు :
ప్రతి సంవత్సరం మార్చి 4న దేశవ్యాప్తంగా జాతీయ భద్రతా దినోత్సవం నిర్వహించబడుతుంది. 1972లో నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ స్థాపించబడిన తర్వాత భద్రతా చైతన్యాన్ని సమాజంలో విస్తరించేందుకు ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి ప్రతి ఏడాది మార్చి 4 నుంచి ఒక వారం పాటు "భద్రతా వారోత్సవం"గా పాటిస్తూ పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి.

భద్రత అనేది కేవలం ఒక నిబంధన కాదు; అది మన జీవన విధానంలో అంతర్భాగం కావాలి. వ్యక్తిగత స్థాయిలోనూ, కుటుంబ స్థాయిలోనూ, సామాజిక స్థాయిలోనూ, దేశ స్థాయిలోనూ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం అత్యవసరం. ప్రమాదం సంభవించిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాన్ని నివారించడం ఉత్తమ మార్గం. "జాగ్రత్తే రక్షణ" అనే నినాదం ప్రతి ఒక్కరి మనసులో నాటుకుపోవాలి.

**ఆధునిక యుగంలో పెరుగుతున్న ప్రమాదాలు**

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, రవాణా వాహనాల సంఖ్య పెరుగుదల, నగరీకరణ---ఇవన్నీ మన జీవనశైలిని వేగవంతం చేశాయి. అయితే అదే వేగం ప్రమాదాల అవకాశాలను కూడా పెంచింది. పరిశ్రమల్లో భారీ యంత్రాలు, రసాయన పదార్థాలు, అధిక వోల్టేజ్ విద్యుత్ పరికరాలు వినియోగంలో ఉన్నాయి. ఒక చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదానికి దారితీయవచ్చు. కార్మికులు తగిన రక్షణ పరికరాలు---హెల్మెట్‌లు, గ్లౌవ్స్, సేఫ్టీ షూస్, మాస్కులు---తప్పనిసరిగా వినియోగించాలి. సంస్థలు భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయడంతో పాటు, క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. "సేఫ్టీ ఫస్ట్" అనే భావన ప్రతి పరిశ్రమలో ఆచరణలోకి రావాలి.




**రోడ్డు భద్రత -**
**- ప్రతి ఒక్కరి బాధ్యత**

మన దేశంలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో నమోదవుతున్నాయి. అతివేగం, మద్యం సేవించి వాహనం నడవడం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగం---ఇవి ప్రమాదాలకు ప్రధాన కారణాలు. ప్రతి సంవత్సరం వేలాది కుటుంబాలు రోడ్డు ప్రమాదాల వల్ల విషాదంలో మునిగిపోతున్నాయి. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, సిగ్నల్‌లకు గౌరవం ఇవ్వడం, పాదచారుల మార్గాలను వినియోగించడం---ఇవి చిన్న చర్యలే అయినప్పటికీ ప్రాణాలను కాపాడగలవు. భద్రతా దినోత్సవం సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచాలి.

**గృహ భద్రత -- జాగ్రత్తలోనే రక్షణ**

గృహాల్లో గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాలు, అగ్ని ప్రమాదాలు, చిన్నారుల ప్రమాదాలు వంటి సంఘటనలు తరచుగా జరుగుతుంటాయి. గ్యాస్ లీకేజీ గుర్తించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవడం, విద్యుత్ వైరింగ్ సరిగా ఉండేలా చూడడం, పిల్లలను ప్రమాదకర వస్తువుల నుంచి దూరంగా ఉంచడం అవసరం.
వృద్ధులు, చిన్నారులు ఉన్న ఇళ్లలో మరింత జాగ్రత్త అవసరం. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, ప్రథమ చికిత్స ఎలా అందించాలి అనే అంశాలపై ప్రతి కుటుంబ సభ్యుడికి అవగాహన ఉండాలి.

**విద్యార్థుల్లో భద్రతా చైతన్యం**

భద్రతపై అవగాహన చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలి. పాఠశాల స్థాయిలోనే అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు భద్రతా నియమాలు, ప్రథమ చికిత్స విధానాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎలా స్పందించాలి వంటి అంశాలను బోధించాలి. విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ తయారీ, క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా భద్రతా అంశాలపై అవగాహన పెంచవచ్చు. చిన్నప్పటి నుంచే భద్రతా విలువలను అలవాటు చేసుకున్న విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారు.

**ప్రకృతి వైపరీత్యాలు మరియు విపత్తు నిర్వహణ**

భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు అనూహ్యంగా సంభవిస్తాయి. ఇటువంటి సందర్భాల్లో ప్రజలు గందరగోళానికి గురికాకుండా ముందస్తు సిద్ధత అవసరం. విపత్తు నిర్వహణపై శిక్షణలు, మాక్ డ్రిల్లులు నిర్వహించడం ద్వారా ప్రాణనష్టం తగ్గించవచ్చు. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి సమన్వయంతో పనిచేస్తేనే విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందన సాధ్యమవుతుంది.

**భద్రతా వారోత్సవం -- కార్యాచరణకు వేదిక**

మార్చి 4 నుంచి ప్రారంభమయ్యే భద్రతా వారోత్సవం కేవలం కార్యక్రమాల పరిమితి కాదు; అది ఒక చైతన్య ఉద్యమం. ఈ వారంలో పరిశ్రమల్లో శిక్షణ శిబిరాలు, రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక తరగతులు, ప్రథమ చికిత్స శిక్షణలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల ద్వారా "భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అనే సందేశం సమాజమంతటా వ్యాప్తి చెందుతుంది.భద్రత అనేది ఒక బాధ్యత, ఒక కర్తవ్యము, ఒక సంస్కృతి. ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాపం వ్యక్తం చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాన్ని నివారించడం ఉత్తమం. ప్రతి వ్యక్తి తన కుటుంబం, సమాజం, దేశం కోసం భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి.

**జాతీయ భద్రతా దినోత్సవం మనకు ఒక స్మరణిక---**
**"జాగ్రత్తే రక్షణ... భద్రతే మన సంస్కృతి... భద్రతే మన భవిష్యత్తు."**

# ప్లాస్టిక్ నిషేధ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## ప్లాస్టిక్ రహిత కడప లక్ష్యం ఆకస్మిక తనిఖీల్లో 600 కిలోల సీజ్ - కడప మున్సిపల్ కమిషనర్ రాకేష్ చంద్ర

ప్రజా భూమి, కడప సిటీ :
మంగళవారంనాడు కడప న గరపాలక సంస్థ పరిధిలో ప్లా స్టిక్ వినియోగాన్ని పూర్తిగా ని షేధించినట్లు కమిషనర్ రాకేష్ చంద్ర తెలిపారు.ఈ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడంలో భాగంగా నేడు నగర పరిధిలోని సంజన్న సర్కిల్ సమీపంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రాజంపేటకు తర లిస్తున్న సుమారు 600 కిలోల ప్లాస్టిక్ కవర్లను గుర్తించి వెంట నే సీజ్ చేయడం జరిగింది.నగ రాన్ని ప్లాస్టిక్ రహితంగా మా ర్చేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని,ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి తీవ్ర హానికలిగిస్తాయని ఆయ పేర్కొన్నారు. పర్యావరణహిత చర్యలకు ప్రజలు సహకరిం చి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి గా మానుకోవాలని కోరారు.న గరంలో ప్లాస్టిక్ నిషేధంపై అవ గాహన కార్యక్రమాలు కొనసా గుతాయని,నిబంధనలు ఉల్ల శీఘించిన వారిపై చట్టపరమై న చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు రాకేష్ చంద్ర విజ్ఞప్తి చేశారు.



# అనాధ వృద్ధాశ్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె
శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం స్థానిక పాత గండిరోడ్డు నందు గల మదర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. బుడ్డా రాజశేఖర రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన అభిమానులు ఆకుల సురేష్, ఆకుల వరలక్ష్మి, చరణ్, లోకేష్ ఆకాంక్షించారు. జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనాధ వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల సురేష్ మాట్లాడుతూ, అనాధ వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా బుడ్డా రాజశేఖర రెడ్డి మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్, గోసల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు అన్నదానం

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డులోని దీన బంధు మానసిక వికలాంగుల ఆశ్రమంలో తొండూరు మండలం ఇనగనూరు గ్రామ వైకాపా నాయకుడు లక్ష్మారెడ్డి మేనల్లుడు జనార్దన్ రెడ్డి 7వ పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి తల్లిదండ్రులు జనార్దన్ రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేస్తావా , లేక అన్నదాన కార్యక్రమం చేద్దామా అని అడిగితే చిన్న వయసులోనే మంచి ఆలోచనతో అన్నదాన కార్యక్రమం చేద్దామని కోరాడు. జనార్దన్ రెడ్డి కోరిక మేరకు దీనబంధు మానసిక వికలాంగు లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జనార్దన్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులో మరెన్నో జరుపుకోవాలని , ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలని మనస్ఫూ ర్తిగా కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.



# వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలి- సీఐ టి. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె
వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సీఐ టి. నరసింహులు సూచించారు. మంగళవారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో పోలీసు సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. అనంతరం లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ. నరసింహులు మాట్లాడుతూ వాహనం నడిపే ముందు చెల్లుబాటు అయ్యే లైసెన్స్, వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండి, ఇంటి నుంచి బయటకు వచ్చే సమయంలో హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# గంటా శ్రీనివాసరావును కలిసిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి

## -పలు అంశాలపై సుదీర్ఘ చర్చ



ప్రజాభూమి,పులివెందుల
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని గంటా శ్రీనివాసరావు స్వగృహం లో మంగళవారం భేటీ అయ్యారు .ఈ సందర్భంగా వారు రాజకీయ అంశాలపై చర్చించి ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిణామాలు చర్చించారు.పులివెందుల నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు, క్షేత్రస్థాయి లో కేడర్‌ను సమన్వయం చేయడం వంటి విషయాలపై వారు చర్చించుకున్నారు.

# గ్రహణంతో ఆలయాలు మూసివేత

ప్రజాభూమి,పులివెందుల
చంద్రగ్రహణాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణంలో పలు ఆలయాలు మూసివేసినట్లు ఆలయ అధికారులు ఆలయ చైర్మన్లు ప్రధాన అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఆయా ఆలయ ప్రధాన అర్చకులు నేతృత్వంలో ఉదయం పూజ కైంకర్యాల అనంతరం 10 గంటలకు ఆలయం తలుపులు మూసివేసినట్లు తెలిపారు.తిరిగి బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ప్రాతఃకాలఆరాధ న ,నివేదన, సంప్రోక్షణ తదితర పూజా కార్యక్రమా లు నిర్వహించానున్నారు.అనంతరం ఉదయం 7గంటల నుండి యధావిధిగా భక్తులకు సర్వ దర్శనం కల్పించనున్నారని తెలిపారు.



# పేదలకు వరం 'ముఖ్యమంత్రి సహాయ నిధి'

## చెక్కులు పంపిణీ చేసిన కుప్పాల వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, సిద్దవటం: వైద్య ఖర్చుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మంగళవారం సిద్ధవటం మండలంలో రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు, రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య లబ్ధిదారులకు సి.యం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేశారు. బొగ్గిడివారి పల్లి గ్రామ పంచాయతీ ఆకురోపల్లి గ్రామానికి చెందిన గాలి సుబ్బయ్యకు రూ. 1,49,193, కొత్త మాధవరానికి చెందిన చిన్న రోశయ్యకు రూ. 40,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని, కూటమి ప్రభుత్వం మానవతా దృక్పథంతో తక్షణమే సాయం అందిస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



# సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలి

## డీసీసీబీ చైర్మన్‌కు సిద్ధవటం టీడీపీ నేతల విన్నపం

ప్రజాభూమి, సిద్దవటం: కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని సిద్ధవటం మండల టీడీపీ నేతలు బద్వేల్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సహకార సొసైటీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, రైతులకు అవసరమైన రుణాలు మరియు ఎరువులు సకాలంలో అందేలా చూడాలని నేతలు చైర్మన్‌ను కోరారు. మంగళవారం కమ్మపాలెంలో మీడియాతో మాట్లాడిన సింగిల్ విండో అధ్యక్షుడు దారపునేని దశరథ రామా నాయుడు.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి, ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మాచుపల్లి ఖాదర్ బంగ్లా వద్ద పెన్నా నదిపై వంతెన నిర్మించాలనే డిమాండ్‌ను మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి, నిత్య పూజేశ్వర పాలకమండలి చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బట్టల దుకాణం దగ్ధం

## -15 లక్షల ఆస్తి నష్టం

ప్రజాభూమి,పులివెందుల
పట్టణంలోని బోలెవార్డ్ పాత విద్యుత్ కార్యాల యం సమీపంలో ఉన్న బట్టల దుకాణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి పూర్తిగా దగ్ధమైంది. పాత విద్యుత్ కార్యాలయం సమీపంలో ఉన్న పీటర్ ఇంగ్లాండ్ బట్టల దుకాణంలో అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగడంతో ఈ విషయం గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక ఇంచార్జ్ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి సిబ్బందితో కలిసి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు అప్పటికే దుకాణంలో ఉన్న బట్టలు, కంప్యూటర్, ఏసీ,ఇన్వర్టర్ అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాదంలో దాదాపు 15 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని పీటర్ ఇంగ్లాండ్ బట్టల దుకాణ మేనేజర్ ఆనంద్ తెలిపారు.





# రఫీని పరామర్శించిన మాజీ చైర్మన్

ప్రజాభూమి,పులివెందుల
వీరన్న గట్టుపల్లెకు చెందిన రఫీ ఇటీవల బైక్ లో నుంచి కిందపడి గాయాలతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రఫీని మాజీ గండి దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణ తేజ మంగళవారం ఆయన నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు.ఈ సంద ర్భంగా రఫీ ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకు న్నారు. అధైర్పడవద్దని ధైర్యం చెప్పారు. ఏదైనా అవసరమైతే నన్ను సంప్రదించాలని రఫీకి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.



# చంద్రగ్రహణం సందర్భంగా మూతపడ్డ గండి అంజన్న ఆలయం

## - నేడు ఉదయం నుంచి యథావిధి దర్శనం

ప్రజాభూమి, చక్రాయపేట
రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానాన్ని మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసివేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని ఆలయ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి మరియు ఆలయ మాజీ చైర్మన్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆలయ తలుపులు మూసివేయబడ్డాయి. గ్రహణ సమయం ముగిసిన అనంతరం నేడు బుధవారం ఉదయం 5 గంటలకు ఆలయ ద్వారాలు తిరిగి తెరవబడతాయి. ఆ తర్వాత స్వామివారికి సుప్రభాత సేవ, ప్రాతఃకాల ఆరాధన, నివేదన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఉదయం 7 గంటల నుంచి భక్తులకు యథావిధిగా సర్వదర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 04 మార్చి 2025


## ఏర్పేడు పట్టణంలో ఉద్యమి నమోదు కార్యక్రమం - కొట్టే సాయి ప్రసాద్ అధ్యక్షతన విజయవంతం



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పేడు పట్టణంలో ఉద్యమి నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ రామిశెట్టి మరియు ఏర్పేడు మండల జనసైనికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఉద్యమి ప్రయోజనాలు:** జనసేనలో తొలి అడుగుగా "ఉద్యమి" సభ్యత్వం పొందిన వారికి పార్టీ సభ్యునిగా గుర్తింపు, గౌరవం, పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత, పార్టీ కమిటీల్లో బాధ్యతలు, నాయకత్వ శిక్షణ, నాయకులుగా ఎదిగే అవకాశాలు, 5 లక్షల ప్రమాద బీమా ద్వారా కుటుంబానికి భరోసా లభిస్తాయి. ఫిబ్రవరి 26నుండి మార్చ్ 10వ తేది వరకు "ఉద్యమి" సభ్యత్వం నమోదు జరగనుంది.

## తిరుచానూరు శ్రీ విజయ గణపతి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం




ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.

తిరుపతి సమీపంలోని తిరుచానూరు నేతాజీ నగర్‌లో వెలసిన పవిత్రమైన శ్రీ విజయ గణపతి ఆలయంలో ఈ నెల 4, 5 తేదీలలో మహా గణపతికి జీర్ణోద్ధరణ అష్టబంధన కుంభాభిషేక మహోత్సవం నిర్వహించ నున్నారు. 4వ తేదీ బుధవారం కలశ స్థాపన పూజలు, 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుంచి కుంభాభిషేకం, అభిషేకాలు, అర్చనలు జరుగుతాయి. ఉదయం 11:16 గంటలకు హస్త నక్షత్ర యుక్త వృషభ లగ్నంలో మహా గణపతికి అష్టబంధన కుంభాభిషేకం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గణపతిపూజ, పుణ్యాహవచనం, నవగ్రహ హోమాలు, ప్రసాదాల పంపిణీ, అన్నదానం నిర్వహించనున్నారు. అర్చకులు మధు స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి అనుగ్రహం పొందాలని ఆలయ ట్రస్టు సభ్యులు కోరారు.

## అంగన్వాడీల డిమాండ్ల పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుంది : సి ఐ టి యు!!





ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం కొరకు చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి భగ్నం చేసి అరెస్టులు చేశారని సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు అంగన్వాడీ యూనియన్ పిచ్చాటూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి ఇంద్రాణి లో విమర్శించారు. అంగన్వాడీల ఆధ్వర్యంలో పిచ్చాటూరులో నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు ఎన్నికల ముందు ఒకలాగా మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత మరో లాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మంగళవారం తెల్లవారుజామున విజయవాడలో అంగన్వాడీల ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేసి వివిధ ప్రాంతాలు తరలించారు . ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ ఈరోజు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ మరియు ప్రాజెక్టు కేంద్రాల్లోనూ ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా పిచ్చాటూరు ఆర్టిసి బస్టాండ్ ఆవరణం లో సిఐ టి యు కార్యదర్శి నాగలాపురం నాగరాజు పిచ్చాటూరు ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వరి ఇంద్రాణి ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాగలాపురం మండల కార్యదర్శి ఆర్ మురుగేషన్ నాలుగు మండలాల అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.




## పద్మావతి నగర్ అభివృద్ధికి అడ్డుపడదకశీడి -: టిడిపి నాయకుడు రాజశేఖర్ రెడ్డి




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఇటీవల పత్రికల్లో ప్రచురితమైన పద్మావతి నగర్ భూములపై వచ్చిన వార్తలను ఖండిస్తూ జిపాళ్యం టీడీపీ నాయకుడు రాజశేఖర్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మావతి నగర్‌లోని 4.21 ఎకరాల భూమి విషయంలో వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడం సరికాదని ఆరోపించారు. పద్మావతి నగర్ ప్రాంత అభివృద్ధి కోసం గతంలోనే సంబంధిత శాఖల వద్ద గ్రీవెన్స్ అర్జీలను ఇచ్చామన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమాలు జరుగుతున్నట్లు ప్రచారం చేయడం అవాస్తవమని, వాస్తవానికి అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రాంత ప్రజలకు రహదారులు,డ్రైనేజీ, విద్యుత్,తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ విషయంలో రాజకీయ లబ్ధి కోసం తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సరికాదని విమర్శించారు. సంబంధిత అధికారులు వాస్తవ పరిస్థితిని పరిశీలించి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. పద్మావతి నగర్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజల్లో అపోహలు సృష్టించే కథనాలను నమ్మవద్దని రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయండి..

### ప్రజా సంక్షేమానికి బాటలు వేయండి - దేశాభివృద్ధిలో భాగస్వామ్యులవ్వండి

### పాత్రికేయులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు




ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

:కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం గ్రామీణ ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మీడియా రంగంపై ఉన్నదనిచిత్తూరు ఎంపి దుగ్గిమల్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పట్టణంలోని హోటల్ ప్రభ ఇన్ నందు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంస్థ విజయవాడ ఆధ్వర్యంలో "వార్తాలాప్ - మీడియా వర్కషాపు" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఐబి డైరెక్టర్ సురేష్ కుమార్, ఎల్ డి ఎం హరీష్ కుమార్, జిల్లా ఐఔపీూ పిడి రవికుమార్, రాష్ట్ర యాక్ట్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సరైన సమాచారం చేరినప్పుడే అభివృద్ధి ఫలాలు అందరికీ చేరుతాయి" అని అన్నారు. గ్రామీణ స్థాయిలో పథకాల అవగాహన పెంచేందుకు జర్నలిస్టులు ముందుండాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసి ప్రతి సంక్షేమ కార్యక్రమాలు అమలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని బాధ్యతగా అమలు చేయుచున్నావని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40 శాతంతో అమలలో గ్రామీణ ఆర్థిక జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని తెలిపారు, యువతకు, రైతులకు, మహిళలకు, వైద్యరంగం, విద్యారంగం, గృహం నిర్మాణంలో, కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అమలు చేయుచున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు, మౌలిక వసతులను బలోపేతం చేయేందుకు రూపొందించిన సమగ్ర చట్టం. ఇది పూర్వపు ఉపాధి హామీ విధానాలను మరింత విస్తరించి, గ్రామీణాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి పెరిగిన ఉపాధి రోజులు అని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రతినిధి గోపీచంద్ మాట్లాడుతూనీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ రహదారుల నిర్మాణంవ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు మద్దతుమహిళల ఉపాధి భాగస్వామ్యాన్ని పెంపుడిజిటల్ పర్యవేక్షణ, బయోమెట్రిక్ హాజరు విధానం గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రణాళికలు రూపొందింపుజియోట్యాగింగ్, ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థ సామాజిక ఆడిట్ ద్వారా పారదర్శకత నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు వేతనాల జమ, ఉపాధి హామీతో పాటు స్థిరమైన గ్రామీణ మౌలిక వసతుల నిర్మాణం జరుగుతుంది. ఇది 'వికసిత భారత్ 2047' లక్ష్యానికి దోహదం చేస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన రహిత ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### కుప్పంలో ఘనంగా 'వ్యాపార సంబంధాల వేదిక' (నెట్వర్కింగ్ ఈవెంట్)






ప్రజాభూమి ప్రతినిధి, కుప్పం

రసాయన రహిత ఆహారంతోనే సమాజానికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి .ఎస్. మునిరత్నం మరియు గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో, కుప్పం పట్టణంలోని శ్రీ మంజునాథ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకందారులు మరియు కొనుగోలుదారుల మధ్య సమన్వయం కోసం "వ్యాపార సంబంధాల వేదిక" (నెట్వర్కింగ్ ఈవెంట్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మునిరత్నం , ఎమ్మెల్సీ శ్రీకాంత్ మరియు ఇతర అధికారులు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను, నమూనాలను సందర్శించారు. ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ మరియు విక్రయాల గురించి రైతులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మితిమీరిన పురుగుమందులు, ఎరువులు వాడిన ఆహారం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారానే వీటికి అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014 నుంచే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నారని, గతంలో 'జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయం'గా ఉన్న ఈ కార్యక్రమం నేడు పెద్ద ఎత్తున విస్తరించిందని కొనియాడారు. కుప్పం నియోజకవర్గంలో ప్రకృతి సాగు చేస్తున్న రైతులకు సరైన ధర కల్పించాలనే ఉద్దేశంతో, రైతు సాధికార సంస్థ చైర్మన్ విజయ్ కుమార్ సహకారంతో ఈ నెట్వర్కింగ్ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కేవలం సాగుదారులుగానే కాకుండా, తమ ఉత్పత్తులను ప్రాసెస్ చేసి నేరుగా వినియోగదారులకు అమ్ముతూ 'వ్యాపారవేత్తలు'గా ఎదగాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్.ఎం.ఎన్.ఎఫ్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం విస్తరిస్తోందని, ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు 5,000 క్లస్టర్లు, 4,000కు పైగా బి.ఆర్.సి సెంటర్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుప్పం అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ ఎస్. మునిరాజు, కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, చిత్తూరు జిల్లా డి.ఏ.ఓ మురళి, రైతు నేస్తం ఫౌండేషన్ ప్రతినిధి వై. వెంకటేశ్వరరావు, సీనియర్ థీమాటిక్ లీడ్ చంద్రశేఖర్, ఈడిపి ప్రణయ్ భార్గవ్ ప్రసంగించారు. అలాగే కుప్పం డి.పి.ఎం అమృతవల్లి, మార్కెటింగ్ టి ఎల్ బిజయ్ నర్సింగ్, నోడల్ ఆఫీసర్ బాజీ బాబు, మహిళలు రైతులు,రైతు సాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ పేట ప్రజలకు శాపంగా మారింది






ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ పేట ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారింది, పారిశ్రామిక వాడలకు దీటుగా అభివృద్ధి చెందుతున్న సూళ్లూరుపేట పట్టణం కు డంపింగ్ యార్డ్ ఒక శాపంగా మారింది, పేటకు చుట్టుపక్కల పరిశ్రమలు అధికంగా ఉండడంతో జననివాసాలు కూడా పెరిగాయి ఈ రీతిలో చెత్తాచెదారం కూడా బాగా పెరగడంతో డంపింగ్ యార్డ్ సరైన స్థలంలో లేకపోవడమే పేటకు శాపం డంపింగ్ యార్డ్ కాళంగి నది అనుకుని ఉండడంతో నీటి కాలుష్యం ఎక్కువగానే ఉంది, ఈ కాలుష్యం వల్ల ఎగువ ప్రాంతాల్లో వ్యవసాయం చేసే రైతులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు పశు సంపద వ్యవసాయం మరియు పల్లె ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందిగా మారింది, డంపింగ్ యార్డ్‌కు మరోవైపు జాతీయ రహదారి ఈ డంపింగ్ యార్డ్ లో వచ్చే దుర్వాసనలు మరియు దట్టమైన పొగ వలన వాహనదారులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు, ఇవన్నీ ఒక ఎత్తు అయితే డంపింగ్ యార్డ్ లో నుంచి వచ్చే దట్టమైన విషవాయువులు నిండిన పొగవలనవాహనదారులు ఇబ్బంది పడుతున్నారు, ఈ యాడ్ నందు మెడి వేస్ట్ వేయడంతో మెడి వేస్ట్ నుంచి వచ్చే రసాయనాలు ప్రతి క్రియ జరిగి డంపింగ్ యార్డ్ నుంచి దట్టమైన రసాయన పొగలు గాలితో కలిసి పట్టణ ప్రజలకు అనారోగ్యానికి కారణం అవుతుంది, మేడి వేస్ట్ ప్రత్యేక బృందాల ద్వారా సేకరించి పర్యావరణానికి ఎలాంటి హానికరం కలగకుండా నిర్వీర్యం చేయాలి, ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యేక బృందాలు మేడి వేస్ట్ సేకరించిన దాఖలు లేవు,డంపింగ్ యార్డ్‌లో ఎక్కడ చూసినా మిడి వేస్ట్ మరియు కాలం చెల్లిన ఔషధాలే కనిపిస్తాయి, డంపింగ్ యార్డ్ విషయంలో అటు నాయకులు కానీ ఇటు అధికారులు కానీ ప్రత్యేక శ్రద్ధ చూపించలేదని చెప్పాలి రాబోయే వేసవిలో ఈ డంపింగ్ యార్డ్ రాసుకొని దట్టమైన రసాయనపొగలు గాలిలో కలిసి శీపట్టణ ప్రజల ఆరోగ్యాలు దెబ్బతీస్తా అన్న భయం ప్రజలకు లేకపోలేదు ఇకనైనా సంబంధిత అధికారులు కానీ ప్రజా నాయకులు కానీ దృష్టి సారించి డంపింగ్ యార్డ్ ద్వారా కాళంగి నది కి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా డంపింగ్ యార్డ్ లో మేడి వేస్ట్ అవశేషాలు లేకుండా చేస్తారని పట్టణ ప్రజలు కోరుచున్నారు.



# అంగన్వాడీల అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అమానుషం: సిఐటియు



ప్రజాభూమి ప్రతినిధి (సత్యవేడు) కేవీబీపురం

తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చలో విజయవాడ కార్యక్రమంలో నిరసన కార్యక్రమం చేవడుతున్న అంగన్వాడీలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం అమానుషమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించా లంటూ చేపట్టిన "చలో విజయవాడ" కార్యక్రమం నేడు ఉద్రిక్తతకు దారితీసింది. తమ న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నా చౌక్ వద్ద రాత్రంతా నిరసన తెలిపిన అంగన్‌వాడీ కార్యకర్తలను ఈరోజు తెల్లవారుజామున పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏ నిరసన ర్యాలీ స్థానిక తహసి ల్దార్ కార్యాలయం నుండి కొనసాగి గోడ గడియారం కూడలి వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించారు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేవడుతున్న అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేయడం రాజ్యాంగ విరోధమని పేర్కొన్నారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న మహిళలపై బల ప్రయోగం చేయటం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ నిద్రిస్తున్న మహిళా నాయకులు కార్యకర్తలను పోలీసులు చుట్టూ ముట్టి వాహనాల లో ఎక్కించి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడానికి తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలో పోలీసులు మహిళలపై దాడి చేసి గాయాలు పాలు చేయడంపై ఆందోళన వ్యక్తపరిచారు. మహిళలపై దాడి చేసిన ఏ ప్రభుత్వం నిలవదన్న విషయాన్ని చరిత్ర పుటల్లో కెళ్ళి తెలుసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య" అని మండిపడ్డారు. ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూ ఇలాంటి దాడులకు పూనుకోవడం ఏంటని ప్రభుత్వ మొండి వైఖరిపై ధ్వజమెత్తారు. అరెస్టులు చేసినప్పటికీ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు నిరసనలు విరమించేది లేదని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాల కారణంగా సత్యవేడులో ప్రధాన రహదారులపై స్వల్ప రాకపోకలు స్తంభించాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై సాయినాథ్ చౌదరి, ఎస్సై 2 లావణ్య సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని నాయకులతో చర్చించినప్పటికీ ఫలితం లేకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింప చేశారు. స్థలానికి స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఎస్సై 2 లావణ్య సిబ్బందితో చేరుకొని నాయకులతో చర్చించిన ఫలితం లేకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సి టి యు నాయకులు అరుణాచలం,అంగన్వాడి సత్యవేడు ప్రాజెక్ట అధ్యక్షుడు శాంతి,కార్యకర్తలు మంజుల,కాంతమ్మ,భారతి,రమణమ్మ సుజనా,విజ, అనురాధ, రుక్మని,పూజ,గౌరీ తదితరులు పాల్గొన్నారు. స్థలానికి స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఎస్సై 2 లావణ్య సిబ్బందితో చేరుకొని నాయకులతో చర్చించిన ఫలితం లేకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సి టి యు నాయకులు అరుణాచలం,అంగన్వాడి సత్యవేడు ప్రాజెక్టు అధ్యక్షుడు శాంతి,కార్యకర్తలు మంజుల,కాంతమ్మ,భారతి,రమణమ్మ సుజనా,విజ, అనురాధ ,రుక్మని,పూజ,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు :సిపిఎం




ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

అరచేత్తో సూర్యున్ని..అరెస్టులతో అంగన్వాడీ ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య స్పష్టం చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా అమరావతిలో శాంతియుత ధర్నా చేస్తున్న అంగన్వాడీలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు, ఏఐటియూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించేంతవరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. పలువురు అంగన్వాడి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అమానుషం: సిఐటియు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చలో విజయవాడ కార్యక్రమంలో నిరసన కార్యక్రమం చేపడుతున్న అంగన్వాడీలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం అమానుషమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన "చలో విజయవాడ" కార్యక్రమం నేడు ఉద్రిక్తతకు దారితీసింది. తమ న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నా చౌక్ వద్ద రాత్రంతా నిరసన తెలిపిన అంగన్వాడీ కార్యకర్తలను ఈరోజు తెల్లవారుజామున పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏ నిరసన ర్యాలీ స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి కొనసాగి గోడ గడియారం కూడలి వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించారు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేపడుతున్న అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేయడం రాజ్యాంగ విరోధమని పేర్కొన్నారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న మహిళలపై బల ప్రయోగం చేయటం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ నిద్రిస్తున్న మహిళా నాయకులు కార్యకర్తలను పోలీసులు చుట్టూ ముట్టి వాహనాలలో ఎక్కించి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడానికి తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలో పోలీసులు మహిళలపై దాడి చేసి గాయాలు పాలు చేయడంపై ఆందోళన వ్యక్తపరిచారు. మహిళలపై దాడి చేసిన ఏ ప్రభుత్వం నిలవదన్న విషయాన్ని చరిత్ర పుటల్లో కెళ్ళి తెలుసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య" అని మండిపడ్డారు. ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూ ఇలాంటి దాడులకు పూనుకోవడం ఏంటని ప్రభుత్వ మొండి వైఖరిపై ధ్వజమెత్తారు. అరెస్టులు చేసినప్పటికీ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు నిరసనలు విరమించేది లేదని స్పష్టం చేశారు. అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాల కారణంగా సత్యవేడులో ప్రధాన రహదారులపై స్వల్ప రాకపోకలు స్తంభించాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై సాయినాథ్ చౌదరి, ఎస్సై 2 లావణ్య సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని నాయకులతో చర్చించినప్పటికీ ఫలితం లేకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింప చేశారు. స్థలానికి స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఎస్సై 2 లావణ్య సిబ్బందితో చేరుకొని నాయకులతో చర్చించిన ఫలితం లేకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సి టి యు నాయకులు అరుణాచలం, అంగన్వాడి సత్యవేడు ప్రాజెక్టు అధ్యక్షుడు శాంతి, కార్యకర్తలు మంజుల, కాంతమ్మ, భారతి, రమణమ్మ సుజనా, విజ, అనురాధ, రుక్మని, పూజ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించాలి : సిపిఐ

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి రూరల్



శ్రీ కాళహస్తి మండలం తొలిసారిగా రైతులు పొట్ట చేతపెట్టుకొని రాత్రి పగలు కష్టపడి విష సర్పాలు బారిన పడుతూ చెమటోడ్చి పంటలు పెట్టుకుని పెట్టుకున్న పంటను అమ్ముకునే సీజన్ వస్తే మధ్యంతర దళారులు కాస్తూ కోస్తూ కొనుగోలు చేసుకుని లక్షల రూపాయలు జోబులు నింపుకుంటున్నారని పంటలు పండించే రైతన్న బాధలు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు అధికారులు మారుతున్న ప్రభుత్వాలు మారుతున్న రైతన్నకు ఆదుకునే అధికారులు ఎవరూ లేరని ఎకరా పంట పెట్టాలంటే నకిలీ మందులు నకిలీ పిచికారి మందులు వేలల్లో ప్రైవేటు షాపులు పెట్టుకొని కోట్ల రూపాయలు రైతులు వద్ద దోసుకుంటున్నటువంటి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు రైతు ఎకరాకు 50 వేల రూపాయలు వరకు ఖర్చు అవుతున్నదని దళారులు కొనేటప్పుడు ఎకరా పంట 30000 కూడా ఆటగడం లేదని మండిపడ్డారు ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళారుల నుంచి ప్రభుత్వమే రైతులు పండించే పంటను కొనుగోలు చేసుకుని వారికి సరైన గిట్టుబాటు కల్పించాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతు అన్నలను ఆదుకోవాలని సిపిఐ పార్టీ కోరుతుందన్నారు ఈ కార్యక్రమంలో మైలేరీ రంగయ్య పొట్టియ్య బాబు చిన్నస్వామి రైతు నారయ్య రమేష్ పెంచలయ్య వ్యవసాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు పుణ్యక్షేత్రంలో అడ్డగోలు ఆక్రమణలు -భక్తుల భద్రత గాలికి!

### - హిందూ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ ఆగ్రహం

### - పంచాయితీ కార్యాలయం ముందే అక్రమ నిర్మాణాలు.. అధికారుల అండదండలు ఉన్నాయా?



ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.



శ్రీ పద్మావతి అమ్మవారు కొలువైన పరమ పవిత్ర పుణ్యక్షేత్రం తిరుచానూరులో జోరందుకుంటున్న ఆక్రమణల పర్వంపై హిందూ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పొన్నా రవికుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం టీటీడీ నిర్మించిన ఫుట్ పాత్ లు, కాలువలు ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నా, అటు టీటీడీ కానీ, ఇటు పంచాయితీ యంత్రాంగం కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా పొన్నా రవికుమార్ మాట్లాడుతూ.. "పంచాయితీ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. భక్తులు నడవడానికి నిర్దేశించిన ఫుట్ పాత్ లపై, డ్రైనేజీ కాలువలపై రాత్రికి రాత్రే శాశ్వత షట్టర్లు నిర్మిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు ఈ అక్రమాలకు పాల్పడుతుంటే, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక భారీ అవినీతి దాగి ఉందనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి బస్సుల్లో వచ్చే వేలాది మంది భక్తులకు సరైన బస్టాండ్ సౌకర్యం లేదు. ఉన్న ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురవ్వడంతో చిన్న పిల్లలు, లగేజీలతో భక్తులు రోడ్డుపైనే ప్రమాదకర స్థితిలో నిలబడాల్సి వస్తోంది. ఇది ఎప్పుడు ఏ ప్రమాదానికి దారితీస్తుందోనని భక్తులు భయపడుతున్నారు. భక్తుల ప్రాణాలతో చెలగాటం ఆడే అధికారం ఎవరిచ్చారు?" అని అధికారులను ఆయన నిలదీశారు. టీటీడీ సొంత నిధులతో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్డు నేడు ఆక్రమణదారుల అడ్డాగా మారిందని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. "పంచాయితీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలు ఖాళీగా ఉంటే, వాటి వెనుక భాగంలో అక్రమంగా నిర్మించిన బంకులను రోజువారీ, నెలవారీ బాడుగలకు ఇచ్చి కొందరు వ్యక్తులు అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు అందాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది," అని ఆయన వివరించారు. ఈ అంశంపై పంచాయితీ కార్యదర్శిని వివరణ కోరగా బాధ్యతారాహిత్యంగా సమాధానాలు చెప్పడం సరికాదని, ఇప్పటికైనా టీటీడీ ఉన్నతాధికారులు, జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని ఈ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం యొక్క ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని, లేనిపక్షంలో హిందూ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని పొన్నా రవికుమార్ హెచ్చరించారు.

# 15న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగ మహోత్సవం ..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 15న తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 14వ తేదీ సాయంత్రం 6 గం.ల నుండి 8 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా మార్చి 15న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహంచనున్నారు. మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

# చంద్ర గ్రహణం కారణంగా శ్రీవారి ఆలయం మూత. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.



చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీవారి ఆలయం మూసివేసినట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. ఆలయ ద్వారాలు మూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్యూలైన్ లో ఉన్న ప్రతి భక్తుడికి దర్శనం చేయించి అనంతరం ఆలయ ద్వారాలు మూసివేసినట్లు చెప్పారు. ఆలయ మూత సమయంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం, లడ్డూ విక్రయ కేంద్రాలు కూడా మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు అన్ని చోట్ల పులిహోర ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. సాయంత్రం ఆలయ శుద్ధి, పుణ్యాహావచనం అనంతరం భక్తులను క్యూలైన్లలోకి అనుమతిస్తామని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు వ్యాఖ్యలను ఖండించిన వైఎస్ఆర్సిపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు . ప్రెస్ మీట్లు పెట్టి, వయసులో మీరు ఎంత పెద్దవాళ్ళైన, మీరు ఒక టీవీ ఛానల్ కి అధిపతైన, ఆ ప్రెస్ మీట్ లో టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి . పైన మీరు, మాట్లాడిన భాషని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు .కి చెప్తున్నాను, ప్రతి రోజూ ఒక పిల్లి పైన దాడి చేస్తే, అది ఒక రోజు పులి అవుతుంది..... రాష్టంలో బీసీలకి, ఎస్సీలకి, ఎస్టీలకి, మైనారిటీలకి, అగ్రవర్ణాలలో పేదలకి ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి, అవన్నీ గాలికి వదిలేసారు..కలియుగానికే దైవం వెంకటేశ్వర స్వామి అలాంటి ఆయన పైన లక్ష మాట్లాడారు మీ కూటమి ప్రభుత్వం. స్వామి చూస్తూ ఊరుకోరు..భూమన కరుణాకర్ రెడ్డి. విద్యార్థి దశ నుండి ఉన్నతమైన మనోభావాలు కలిగినటి వంటి వ్యక్తి..... రెండు సార్లు తిరుపతికి ఎమ్మెల్యే, రెండు సార్లు టీటీడీ పాలకమండలి చైర్మన్, తుడా చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి .ఈ తిరుపతికి ఎన్నో మంచి పనులు చేసిన వ్యక్తి.... టీటీడీ చైర్మన్ గా ఉండి ఆ పదవికే వన్నె తెచ్చిన వ్యక్తి..... నీచమైన రాజకీయాల కోసం అలాంటి వ్యక్తిని ఏది పడితే అది మాట్లాడితే, పైన ఉన్న ఆ భగవంతుడు చూస్తూ ఊరుకోడు .

# అంగనవాడిల అరెస్టు చేయడం చూడలేము

### కళ్లకు చేతులు అడ్డం పెట్టుకొని నిరసన



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ విజయవాడలో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న అంగన్వాడీలను అరెస్టు చేయడం తాము చూడలేము అంటూ మంగళవారం నాయుడుపేట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయుడుపేట సిఐటియు కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కెట్ సెంటర్లో కళ్ళకు చేతులు అడ్డం పెట్టుకుని ఈ ఘోరం చూడలేమని, అంగనవాడిలు మహిళలు అని కూడా చూడకుండా అరెస్టు చేయడం సిగ్గు చేటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివకవి ముకుందా అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి నెలవల శ్యామలమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారానికి రాక ముందు అంగన్వాడీలు 42 రోజులు సమ్మె చేస్తున్న సందర్భంలో వారి శిబిరాలకు వచ్చి కనీస వేతనం ఇస్తామని వరాలు ఇచ్చి గెలిసిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడగడానికి వెళ్లిన అంగనవాడీలను మహిళలు అని కూడా చూడకుండా అరెస్టు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. న్యాయమైన అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయనిర్మల, కళావతి, నాగమ్మ, వాణి, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణమ్మ, సిఐటియు నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ కాలేషా, ఆటో యూనియన్ నాయకులు మస్తాన్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మద్దతుదారు శ్రీరాములు మృతికి నివాళి



ప్రజాభూమి ప్రతినిధి(సత్యవేడు) కేవీబీపురం

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కసిం మిట్ట దళిత వాడకు చెందిన తెలుగుదేశం పార్టీ మద్దతు దారు నేడియం శ్రీరాములు (48) మంగళవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మృతి చెందారు ఆయన మృతికి సత్యవేడు శాసనసభ్యులు పెద్దలు గౌరవనీయులు కోనేటి ఆదిమలం తనయుడు చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ పూలమాలవేసి నివాళి అర్పించారు. మృతుని తల్లిని మృతుని భార్య, ఆడ పిల్లలను పరామర్శించి ప్రభుత్వపరంగా తప్పక ఆదుకుంటామన్నారు. దహన క్రియలకు సంబంధించి బాధ్యతకుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే తో పాటు కోనేటి సుమన్ కుమార్ అభిమానులు, అనుచరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ 'ఉద్యమి' నమోదు జోరు --- ఏర్పేడు లో ఘున విజయం!



ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పేడు పట్టణంలో నిర్వహించిన "ఉద్యమి" సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనవిజయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్ రామిశెట్టి మరియు జనసైనికులు పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియను ఉత్సాహంగా కొనసాగించారు. ఉద్యమి సభ్యత్వం పొందిన వారికి పార్టీ గుర్తింపు, కార్యక్రమాల్లో ప్రాధాన్యత, కమిటీల్లో బాధ్యతలు, నాయకత్వ శిక్షణతో పాటు నాయకులుగా ఎదిగే అవకాశాలు లభిస్తాయని నాయకులు తెలిపారు. అదనంగా రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పించనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 వరకు "ఉద్యమి" సభ్యత్వ నమోదు కొనసాగనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# మాదాసు కృష్ణయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన మేకలు తిరుమల రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం రాయలచెరువు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదాసు కృష్ణయ్య సోమవారం స్వర్గస్తులైనారు. 1982 వ సంవత్సరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ సైనికుడిగా టిడిపి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడిన మాదాసు కృష్ణయ్య మరణం పార్టీకి తీరని లోటు అని, ఆయనకు నివాళులు అర్పిస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం తిరుమలరెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్ నాగభూషణం, మాజీ వార్డ్ మెంబర్ పి రోసి రెడ్డి. మండల తెలుగుదేశం పార్టీ తరఫున టిడిపి నాయకుడు మాదాసు మాధవయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఇన్స్పైర్ మనక్ అవార్డులకు ఎంపికైన జడ్‌పీహెచ్ఎస్ అక్కుర్తి విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి... శ్రీకాళహస్తి రూరల్

అక్కుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థులు వైష్ణవి, జీవనరేఖ, మీనాక్షి ముగ్గురు విద్యార్థులు ఇన్స్పైర్ మనక్ అవార్డులకు ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జయ కుమారి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో ఎంపిక చేయబడిన సైన్స్ ప్రాజెక్టులలో ఎంపిక అవడం ఎంతో ఆనందదాయకమని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని, సరైన మార్గదర్శకత్వం లభిస్తే వారు అద్భుత విజయాలు సాధించగలరని మా విద్యార్థులు నిరూపించారని అన్నారు. ఈ విజయానికి మార్గనిర్దేశం చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీ ప్రకాశం రాజును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఎంపిక కావడం పాఠశాలకు గౌరవకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.

# మహిళల భద్రతపై అవగాహన కల్పించిన రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు.



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మంగళవారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రేణిగుంట సబ్ డివిజన్ పోలీసు అధికారి (ఎస్ డి పి ఓ) శ్రీ వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జా జయచంద్ర, సబ్ఇన్‌స్పెక్టర్ శ్రీ ఖ ధర్మారెడ్డి మరియు సిబ్బంది కలిసి రేణిగుంట ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న చైన్ స్నాచింగ్, బ్యాగ్ దొంగతనాలు మరియు ఇతర నేరాల గురించి ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. బస్ స్టేషన్ వంటి రద్దీ ప్రదేశాల్లో తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీసులకు ,సమాచారం అందించాలని సూచించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా, పోలీసులను సంప్రదించాలని, అత్యవసర సమయాల్లో డయల్ 100 / 112 కు కాల్ చేయవచ్చని తెలిపారు. రేణిగుంట పోలీసులు మహిళల భద్రతకు ,ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# పలమనేరు టిటిడి గోశాలపై ప్రత్యేక దృష్టి

## టిటిడి జేఈఓ (వైద్యం, విద్య) డా. ఎ. శరత్

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల:



టిటిడి ఆధ్వర్యంలో పలమనేరులో నిర్వహిస్తున్న గోశాలలో పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తెలిపారు. మంగళవారం ఆయన పలమనేరు గోశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, గోశాలలోని పశువులకు సమయానికి మేత, త్రాగునీరు, అవసరమైన వైద్య సేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గోశాలలో ప్రస్తుతం 542 పశువులు ఉన్నట్లు తెలిపారు. పశువులను మేత కోసం రోజుకు ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు వదలకుండా, ఉదయం ఒకేసారి మేతకు వదిలి సాయంత్రం షెడ్లకు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే 13 ఎకరాల్లో పచ్చిమేత అందుబాటులో ఉందని, గోశాలకు అనువైన భూమిని గుర్తించి మరింత విస్తీర్ణంలో పచ్చి గడ్డి సాగు చేయాలని సూచించారు. ప్రతి షెడ్లో పశువులకు అందిస్తున్న దాణా, షెడ్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, పరిశుభ్రత, వ్యాధుల నివారణకు అందిస్తున్న మందుల వివరాలను రోజువారీగా నమోదు చేసి బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న పిల్లల సంరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో, పశువుల సంరక్షణకూ అంతే స్థాయిలో బాధ్యత వహించాలని సూచించారు. పశువులకు తగిన నీడ కల్పించేందుకు విస్తృతంగా చెట్ల మొక్కలు నాటాలని కోరారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ గోశాలను సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న మెరుగైన పద్ధతులను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. అంతకుముందు పలమనేరులోని గోశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్ శివకుమార్, పలమనేరు ప్రత్యేక అధికారి డా. చైతన్య, వెటర్నరీ మేనేజర్లు డా. అనిల్ కుమార్, శివమనోహర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆనందోత్సవాలతో హోలీ సంబరాలు

ప్రజాభూమి,పులివెందుల



హోలీ పండగను పురస్కరించుకొని పులివెందుల లో మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. పులివెందుల పట్టణంలో పలు వీధులలో చిన్నారులు రంగుల జల్లుకుంటూ కేరింతలు వేస్తూ పోలింగ్ ఘనంగా నిర్వహించారు. మండలంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న సుగాలి తాండతోపాటు, కనంపల్లె గ్రామాల్లో హోలీ పండుగ ను ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగ సందర్భంగా.. చిన్న పిల్లలు పెద్దలు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. చిన్న పిల్లలు సైతం రంగులు చల్లుకుంటూ హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొడుతూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ ఆనందంగా గడిపారు.

# వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలి

## -ట్రాఫిక్ సిఐ



ప్రజాభూమి,పులివెందుల

వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్సులు తప్పని సరిగా కలిగి ఉండాలని ట్రాఫిక్ సిఐ హాజీవల్లి అన్నారు. మంగళవారం పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ఇంటి నుండి బయటకు వచ్చేట ప్పుడు లైసెన్సు,హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నా రు. మైనర్ లు ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# స్త్రీ లోలుడని తెలిసినా చైర్మన్ పదవి ఎలా ఇచ్చారు?

- భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న కూటమి ప్రభుత్వం.
- మా ప్రభుత్వ హయాంలో పృథ్వీపై వేటు.. నేడు నాయుడికి సమర్థనా?
- నెయ్యి కొనుగోళ్లలో హెరిటేజ్ బినామీల దోపిడీ.
- రూ. 658 అడ్డగోలుగా కట్టబెట్టిన చంద్రబాబు
- టీటీడీని రాజకీయ అడ్డాగా మార్చిన ప్రభుత్వం :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు:

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువున్న తిరుమలలో వరుస అపచారాలతో స్వామి వారి పవిత్రతను కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తోందని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం నెల్లూరు లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తిరుమల కొండపై మద్యం, రీల్స్, ఫోటో షూట్లు వంటి నిషిద్ధ కార్యకలాపాలు పెరిగిపోయాయని, భక్తుల రక్షణపై పాలకమండలికి నియంత్రణ కరువైందని కాకాణి ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ చైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తికి నిష్కళంకమైన వ్యక్తిత్వం ఉండాలి. కానీ, ప్రస్తుతం బీఆర్ నాయుడు చుట్టూ తిరుగుతున్న అసభ్యకర వీడియోలు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయిని ఆక్షేపించారు. ఏ ఐ ద్వారా ఆ వీడియోలు ఒరిజనల్ అని తేలినా, చంద్రబాబు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం" అని మండిపడ్డారు. ఆలయ పవిత్రతను కాపాడటానికి బీఆర్ నాయుడిని తక్షణమే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని లేదా ఆయనతో రాజీనామా చేయించాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే..." కూటమి పాలనలో తిరుమలలో అనేక వరుస దుర్ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరం. భక్తుల విశ్వాసాలను, ఆకాంక్షలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ... పాలకమండలి అనేక తప్పిదాలకు పాల్పడుతుంది. వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. అత్యంత భక్తితో పుణ్యదర్శనానికి వచ్చిన భక్తులు ఏకంగా ప్రాణాలు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది. వీటికి తోడు తిరుమలలోనే మద్యపానం, రీల్స్, ఫోటో షూట్ లు వంటి వరుస అపచారాలు, నిషిద్ధ కార్యకలాపాలు జరుగుతున్నా...వాటిపైనియంత్రణ కరువైంది. వీటికి తోడు కూటమి ప్రభుత్వం లడ్డూ ప్రసాదంపై అడ్డగోలు ఆరోపణలు చేసి... స్వామి వారి ప్రతిష్టను మరింత మసకబార్చే ప్రయత్నం చేసింది.

**ఆలయ ప్రతిష్టను మసకబార్చిన బీ ఆర్ నాయుడు...**

తిరుమలలో జరిగే అన్ని కార్యకలాపాలకు పాలక మండలి చైర్మన్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆయన కనుసన్నల్లో పరిపాలన జరుగుతుంది. అంత పవిత్రమైన ఆలయ నిర్వహణ చేయాల్సిన వ్యక్తికి నిష్కళంకమైన వ్యక్తిత్వం, అచంచలమైన భక్తి ఉండాలి. భక్తుల మనోభావాలను కాపాడాల్సిన చిత్తశుద్ధి కూడా ఉండాలి. అలాంటి ప్రతిష్టను దిగజార్చేలా సీఎం చంద్రబాబు ఆ స్థానాన్ని రాజకీయ వేదికగా మార్చడాన్ని భక్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఇటీవల టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు వీడియోలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయి. ఇవన్నీ చూసిన తర్వాత పవిత్రమైన టీటీడి నిర్వహణకు సీఎం చంద్రబాబు ఇలాంటి వ్యక్తిని నియమించాడా? అని భక్తులు కలత చెందుతున్నారు. బీ ఆర్ నాయుడు తన మీద విడుదలైన వీడియోల్ డీఫ్ ఫేక్ అని చెప్పాడు... కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అవి ఒరిజనల్ వీడియోలే అని నిర్ధారణ అయింది. అప్పుడు వివరణ ఇవ్వడానికి ప్రయత్నిస్తూ... తాను 30 ఏళ్లుగా ఆ మహిళ కుటుంబంతో సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పుకొచ్చాడు. కానీ 2024 ఎన్నికలకు ముందే ఆ మహిళ చంద్రబాబుకు లేఖ రాస్తూ... మాజీ సీఎం, కాబోయే సీఎం అని సంబోధించింది. అదే టైంలో బీ ఆర్ నాయుడు ఎలాంటి వ్యక్తో, ఎంత దారుణమైన స్త్రీ లోలుడో లెటర్ లో ఫిర్యాదు చేసింది. బీ ఆర్ నాయుడు రాజ్యసభ సభ్యత్వమో, టీటీడీ చైర్మన్ పదవో ఆశిస్తున్నాడు. ఆయన మహిళలను విపరీతంగా వేధిస్తాడు. మీరే నాకు న్యాయం చేయండి అని లేఖ రాసింది. అలాంటప్పుడు టీటీడీ పవిత్రతను దృష్టిలో పెట్టుకుని అలాంటి ఆరోపణలు వచ్చిన పేరు కూడా చైర్మన్ పదవికి పరిగణలోకి తీసుకోరు.

**ముందే తెలిసినా ఎలా నియమిస్తారు?**

కానీ బాధిత మహిళ తాను చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్, లోకేష్ లకు కూడా లేఖ రాసినా... మీరు స్పందించలేదు. దేవుడి ప్రతిష్టను కాపాడే వారికి ఆ పదవిలో నియమించాల్సింది పోయి.. ఇన్ని రకాల ఆరోపణలు ఉన్నా.. కేవలం బీ ఆర్ నాయుడు మీకు మీడియా ద్వారా వంతపాడాడు అన్న స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం కోట్లాది మంది భక్తుల మనోభావాలను గాయపరుస్తూ... టీటీడీ చైర్మన్ పదవి కట్టబెట్టారు. ఇది ముమ్మాటికీ దురదృష్టకరం. దేవుడు మీద నిజంగా భక్తి



ఉంటే ఇలాంటి ఆరోపణలు వచ్చిన వ్యక్తిని ఏ విధంగా ఆ పదవిలో కూర్చోబెడతారు? మీ నియామకం ద్వారా మీకు స్వామి అంటే భయం, భక్తితో పాటు నిష్ట కూడా లేదని స్పష్టమైంది?

**వైయస్.జగన్ కు మీకు ఇదే తేడా చంద్రబాబూ..**

మరలా తన ఉదంతాన్ని సమర్థించుకోవడానికి నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఆ వీడియోలో ఏం తప్పు ఉందని మాట్లాడుతుంటే... ఇంతకన్నా సిగ్గుచేటు మరొకటి ఉండదు చంద్రబాబూ. అంటే నీతులు ఎదుటివారికి చెప్పడానికే తప్ప మీరు ఆచరించరు అని అర్థం అవుతుంది. మీ మీడియా ద్వారా ప్రపంచానికి నీతులు చెబుతారే తప్ప.. మీరు మాత్రం వాటిని ఆచరించరు అన్నది కూడా బీ ఆర్ నాయుడు చేష్టలు ద్వారా తెలుస్తుంది. గతంలో ఎస్వీ బీసీ చైర్మన్ పై ఒక ఆడియో విడుదలైతే.. తక్షణమే అప్పటి సీఎం వైయస్.జగన్ ఆయన్ను రాజీనామా చేయించారు. కేవలం స్వామి వారి ప్రతిష్ఠ మసకబారకూడదని... స్వామి వారి సేవలో ఉన్న వ్యక్తులు నిష్టతో ఉండాలని ఆ పదవి నుంచి తొలగించారు. మీకు ఆ నిబద్దత లేదు, నీతి లేదు. జరిగిన ఘటనపై విచారణ చేయలేదు సరికదా, ఆ ఘటనను సమర్థిస్తూ... మిమ్మల్ని ప్రశ్నించేవారిదే తప్పు అన్నట్టు వ్యవహరించడం క్షమించరాని నేరం. మీ అనుభవం అనేక అనర్థాలకు దారి తీస్తుందన్న విషయం గుర్తుంచుకొండి చంద్రబాబూ.

**బీ ఆర్ నాయుడు విషయంలో చంద్రబాబు రెండు తప్పులు...**

బాధిత మహిళ తన ఆవేదనతో లేఖ రాసి.. పదవి ఇవ్వకముందే ఆయన ఎలాంటి స్త్రీ లోలుడో చెబుతూ మీకు ఫిర్యాదు చేస్తే... అలాంటి వ్యక్తికి పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవి ఇవ్వడం మొదటి తప్పు అయితే.... ఆధారాలతో సహా ఆయన వీడియోలు బయటపడిన తర్వాత తక్షణమే ఆయన్ను పదవి నుంచి తొలగించాల్సింది పోయి.. ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ ఆయన తరపున వకాల్తా పుచ్చుకుని, మీరు బుకాయించడం అత్యంత దుర్మార్గం. మీ చేష్టల ద్వారా స్వామి వారి పట్ల భయం, విశ్వాసం, భక్తి లేవన్న విషయం మరోసారి స్పష్టమైంది.

**ప్రతిసారీ అప్రతిష్ట మాటలే...**

బీ ఆర్ నాయుడు గతంలో పవిత్రమైన ఏడుకొండలు వాడు అని మనం సంబోధిస్తే ఏడు కొండల తర్వాత ఎనిమిదో కొండ చెత్త కొండ ఉందని చెత్త మాటలు మాట్లాడిన నీచుడు, భగవద్గీత లో ఏముంది దానిపై ఉమ్మేస్తున్నారు అని నీచంగా పరమ పవిత్రమైన గ్రంథం గురించి మాట్లాడిన వ్యక్తి బీ ఆర్ నాయుడు. ధర్మ పథం గురించి మానవాళికి బోధించిన గ్రంథం గురించి నోటికొచ్చినట్లు మాట్లాడ్డం దారుణం. వీడియో విడుదల చేసిన వారి గురించి మాట్లాడుతూ వారి అంతు చూస్తానని మాట్లాడుతున్నాడు. నీ సంగతి భగవంతుడే తేల్చాడు. దాని గురించి సమాధానం చెప్పకుండా.. నాకు పనీపాటా లేదా అని వ్యంగ్యంగా మాట్లాడుతున్నావు. నీ పనీ పాటా గురించి అందరికీ అర్థం అయింది బీ ఆర్ నాయుడూ, నువ్వు చేసిన పనుల వల్ల భగవంతుడి సేవకి నువ్వు పనికిరావు, నీకా అర్హత లేదన్న విషయం స్పష్టమైంది. ఓ పనికిమాలిన ఛానెల్ ని అడ్డుపెట్టుకుని.. అబద్దపు కథనాలు ప్రసారం చేసి, బెదిరించాలని చూస్తే భయపడేవారు లేరు. మీరు ఇప్పటికే లెక్కకు మించిన పొరపాట్లు చేశారు. లడ్డూ ప్రసాదం విషయంలో సిట్ నివేదిక ద్వారా మీ తప్పులు బహిర్గతమయ్యాయి. ఒక్కొక్కటిగా మీ బాగోతాలు కడా బయటపడుతున్నాయి. నెయ్యి సరఫరా విషయంలో కూడా మీ అక్రమాలు బయటకు వస్తున్నాయి. 2014-19 మధ్య నెయ్యి సగటున కేజీ రూ.330 ఉంటే, ఇవాళ హెరిటేజ్ కు చెందిన మీ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఇందాపూర్ ద్వారా రూ.658 కు కేజీ నెయ్యి కొనుగోలు చేయడం ద్వారా మీ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారు. మీరు ఆకాశం మీద ఉమ్మి వేసే ప్రయత్నం చేస్తూ.. తిరిగి వైయస్.జగన్ మీద నిందవేసే ప్రయత్నం చేస్తున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా ఆలయ పవిత్రతను, ప్రాశస్త్యాన్ని కాపాడ్డానికి బీ ఆర్ నాయుడుని టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించడం ద్వారా, భక్తుల మనోభావాలను గౌరవించాలని కాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# నల్ల రిబ్బన్లతో స్విమ్స్ కార్మికుల నిరసన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



స్విమ్స్ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నేడు మంగళవారం నాటికి 5వ రోజుకు చేరుకున్నాయి. ఐదు రోజులుగా శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ స్విమ్స్--టీటీడీ యాజమాన్యాల మొండి వైఖరి మారకపోవడంతో, కార్మికులు తమ నిరసనను మరింత తీవ్రతరం చేస్తూ నేడు నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. ఐదవ రోజు దీక్షా కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్ర ప్రసంగించారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు గంటపాటు కార్మికులందరూ విధులు బహిష్కరించి రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారికి మద్దతుగా కూర్చుని రిలే నిరాహార దీక్షలో కార్మికులందరూ ఏకగ్రీవంగా పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. యాజమాన్యానికి కార్మికులపై కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తూ, కనీసం శ్రీ వెంకటేశ్వర స్వామికీకైనా తమ మీద దయ కలిగి సమస్యలు పరిష్కారం కావాలనే ఆశతో కార్మికులు ఉదయం స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. "ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా... మా సమస్యలను పరిష్కరించు" అంటూ ప్రార్థిస్తూ, టీటీడీ--స్విమ్స్ యాజమాన్యాల మనసు మార్చి కార్మికుల బ్రతుకుల్లో మార్పు తేవాలని వేడుకున్నారు. గత నాలుగేళ్ల క్రితం కార్పొరేషన్‌లో విలీనం చేసినప్పటి నుండి శానిటేషన్ విధానాన్ని రద్దు చేసి వేతనాలు పెంచాలని అధికారులు చుట్టూ తిరుగుతూ, ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా ప్రాధేయపడుతున్న కార్మికుల సమస్యలను విస్మరించడం అధికారుల వైఫల్యమని, ఆ తప్పులను సరిదిద్దుకోవాలని విమర్శించారు. కార్మికుల సహనాన్ని పరీక్షించకుండా తక్షణమే యాజమాన్యం చర్చలకు రావాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలన్నిటికీ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేత జి. బాలసుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్, యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, కమిటీ సభ్యులు గోపి, వెంకటేష్, జనార్ధన్, కోటయ్య, రాజా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయల అందించాలి -ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన

ప్రజాభూమి,పులివెందుల



అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల న్యాయమైన సమస్య ల పరిష్కా రం కోసం విజయవాడలో 36 గంటలు నిరసన దీక్ష చేపడితే తెల్లవారుజామున అంగన్వా డీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయటం సమంజసం కాదని అంగన్వాడీలు అన్నారు. అరెస్టు లను ఖండిస్తూ మంగళవారం మినీ సెక్రటేరియట్ కార్యాల యం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అందించాలని , ఖాళీగా ఉన్న అంగన్వాడి, వర్కర్స్ హెల్పర్స్ , సూపర్వైజర్ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ విజయవాడలో 36 గంటల నిరసన దీక్ష చేపడితే 24 గంటలు గడవక ముందే తెల్లవారుజామున దుర్మార్గంగా మహిళలను ఈడ్చుకుంటూ అక్రమం గా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నా రు. అంగన్వాడి కార్యకర్తలు గర్భవతులకు,బాలింత లకు ,పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు అనేక సేవలు అందిస్తున్నారు. అటువంటి అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనం పేరుతో వాళ్ళ శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. అంగన్వాడి సెంటర్లకు వేసవి సెలవులు ప్రకటించాలన్నారు. ప్రతి న్యాయమైన కోరికను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కొరకు ప్రత్యేక దృష్టి

## - సీఐ.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి పట్టణంలో సీఐ. నరసింహులు పర్యవేక్షణలో మంగళవారం విస్తృత ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు పోలీసులు పాదయాత్ర ద్వారా గస్తీ నిర్వహించారు. ఈ ఫుట్ పెట్రోలింగ్ లో గాంధీ రోడ్డులో అనధికారికంగా ఏర్పాటు చేసిన వ్యాపారాలు, ఇతర ఆక్రమణలను పోలీసులు తొలగించారు. అనంతరం సీఐ.నరసింహులు మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల భద్రత, ట్రాఫిక్ సౌకర్యం మరియు పాదచారుల సౌకర్యం కోసం ఈ చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు రోడ్ల ఆక్రమణలను నివారించాలి మరియు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. భద్రతా చర్యలు క్రమంగా కొనసాగుతాయని సీఐ తెలిపారు.



ప్రజాభూమి
జనరల్ 11
బుధవారం 4, మార్చి 2026

జిల్లాలో నేటి నుంచి చేపట్టిన

# ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

ప్రజాభూమి ప్రతినిధి–సామర్లకోట



మంగళవారం జిల్లావ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. అధికారులతో కలిసి తనిఖీ చేశారు. తొలుత ఆయన కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ – సామర్లకోట కెనాల్ రోడ్డులో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. మున్సిపల్ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. రోడ్డుకు ఇరుపక్కల పేరుకుపోయిన చెత్త, మట్టి దిబ్బలను తొలగించే పనులను కార్పొరేషన్ అధికారులు చేపట్టారు. ఇంద్రపాలెం వంతెన నుంచి ప్రతాప్ నగర్ బ్రిడ్జి వరకు ఉన్న కెనాల్ రోడ్డుకు ఇరువైపుల శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేసీబీలు, బ్లేడ్ ట్రాక్టర్ల సహాయంతో చెత్త, మట్టిని తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో పట్టణ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచే లక్ష్యంతో పరిశుభ్రతపై ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇంద్రపాలెం కాకినాడ – సామర్లకోట కెనాల్ రోడ్డు, ప్రతాప్ నగర్ బ్రిడ్జి వరకు ఉన్న ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఈ పనులు సక్రమంగా జరిగేలా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా జేసీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కెనాల్ రోడ్డుపై రాత్రివేళల్లో కొంతమంది చెత్తను తీసుకొచ్చి పారేస్తున్నారని పేర్కొన్నారు. ఇకపై ఎవరైనా చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రివేళ గస్తీ ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పిఠాపురం, గొల్లప్రోలు పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సంబంధిత మున్సిపల్ కమిషనర్లతో కలిసి జేసీ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పనుల వివరాలను అరా తీశారు. ఈ కార్యక్రమం కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎస్.ఈ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీచరణ్, పిఠాపురం కమిషనర్ కనకారావు ఇతర పట్టణ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ జి ఎం సి బాలయోగి సేవలు చిరస్మరణీయం

–కార్మిక శాఖ మంత్రి సుభాష్.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

దివంగత మాజీ లోక్సభ స్పీకర్ స్వర్గీయ జీఎంసీ బాలయోగి దేశానికి చేసిన సేవలు చిరాస్మరణీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో స్వర్గీయ జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన బాలయోగి గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. మాజీ లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ప్రజాస్వామ్య పరిరక్షణలో, పార్లమెంటరీ వ్యవస్థ బలోపేతంలో చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి అత్యున్నత పదవిని అధిరోహించడం యువతకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## ఆడపిల్లల రక్షణకు ప్రత్యేక చట్టాలు

– తాళ్లపూడి ఎస్సై



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

స్కూల్స్ లో చదువుకునే ఆడపిల్లలు కు పోలీస్ చట్టాల పట్ల అవగాహన కల్పించడం తో పాటు, వారికి మగ పిల్లలు నుంచి ఎదురయ్యే ఇబ్బందులు ను ఎలా ఎదుర్కోవాలనే విషయాలపై తాళ్లపూడి పోలీస్ లు అద్వర్యం లో అవగాహన కల్పించారు. మండలం లోని గజ్జరం డి.సి.ఎం హోమ్ లో ఉమెన్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం పేరుతో కార్య క్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆడపిల్లల రక్షణ కొరకు టోల్ ఫ్రీ న్టంబెర్ పెట్టారని, కౌమార దశలో ఆడపిల్లలు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలన్న విషయాలపై ఎస్సై టి.రామకృష్ణ అవగాహన కల్పించారు. ఎస్సై తో పాటు సిబ్బంది హోమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ కార్యకర్తలు

## పార్టీ కండువా వేసి ఆహ్వానించిన మంత్రి సుభాష్.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణమండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక రెండో వార్డు స్టీల్ వెల్ పేటకు చెందిన దోమలపాటి విజయలక్ష్మి రాజశేఖర్, దొమ్మలపాటి లాలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి సుభాష్‌తో పాటు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పాలన, మంత్రి సుభాష్ చేపడుతున్న నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవల పట్ల ఆకర్షితులై తెలుగు దేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల కోసం పారదర్శకంగా పనిచేస్తున్న నాయకత్వాన్ని బలపర్చడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీ నాయకులతో మమేకమై, సమన్వయం చేసుకొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమిపార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,ఎ ఎం సి చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, కవల నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, నియోజవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## చంద్ర గ్రహణంతో మూతపడిన ఆలయాలు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

చంద్ర గ్రహణం సందర్భంగా కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని మంగళవారం మూసివేశారు. తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు యదావిధిగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9 గంటలకు అర్చకులు ఆలయ ద్వారాలు మూసివేశారు. గ్రహణ సమయాల్లో ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి ఆలయ కార్యక్రమాలు నిలిపి వేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. గ్రహణం అనంతరం బుధవారం ఉదయం సంప్రోక్షణ నిర్వహించాక ఉదయం 6 గంటల నుంచి భక్తులకు స్వామి వారి దర్శనాలు పునః ప్రారంభం అవుతాయని దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు వెల్లడించారు. అలాగే ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి ఆలయాలను కూడా గ్రహణం సందర్భంగా మూసివేశారు.

## రేల ఆదివాసీ టీమ్ అద్భుత విజయం

–సెంచరీతో చెలరేగిన ప్రవీణ్..



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం

ఆదివాసీ యూవతలో ఉన్న నైపుణ్యం వెలికి తియ్యడం కోసం ఏర్పాటైనా రేలా ఆదివాసీ టీమ్ కూనవరం ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో లీగ్ మేచ్ లు జరుగుతున్న తరుణంలో అన్ని టీమ్స్ కంటే చిన్న టీమ్ గా ప్రారంభమై మొదటి మేచ్ ఓడిపోయినా రెండొవ మేచ్ నుంచి సిపిఎల్ చింతూరు లో జరిగిన మేచ్ లో విశ్వ విజేతలుగా గెలుపొందిన కూనవరం జట్టును మొదట ఓడించి, ఈరోజు విఆర్




పురం జట్టు పై విజయం సాధించి క్రికెట్ అభిమానుల మన్ననలు పొందుతుంది. ఈ కూనవరం ప్రీమియర్ లీగ్ లో రేల ఆదివాసీ క్రికెట్ టీమ్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. స్కోర్ వివరాలు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రేల ఆదివాసీ 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ఓపెనింగ్ దిగిన వర్మ 41 బాల్స్ కు 51పరుగులు, ప్రవీణ్ 63 బాల్స్ కు 108 పరుగులు చేయడం జరిగింది. బ్యాటింగ్ కు దిగిన వి.ఆర్.పురం జట్టు లక్ష్య సాధనలో 18 ఓవర్లలోనే 164 పరుగులు చేసి ఆలవుట్ అవ్వడం జరిగింది. అజేయ సెంచరీ చేసి నాలుగు వికెట్లు తీసిన ప్రవీణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకోవడం జరిగింది. కూనవరం ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్ లో అధ్బుత ప్రదర్శనతో రేల టీం నెట్ రన్ రేట్ లో ముందంజలో ఉందని కెప్టెన్ వినయ్ తెలిపారు. రానున్న అన్ని లీగ్ మెచేస్ గెలిసి ప్లేఅప్స్ కి చేరే విధంగా రేలా ఆదివాసీ టీమ్ ని ముందుకు తీసుకుపోతామణి టీమ్ మేనేజ్ మెంట్ వారు తెలియజేసారు, ఈ కెపిఎల్ మెచుల్లో ఏ టీమ్ వారైనా 50పరుగులు వ్యక్తి గత స్కోర్ నమోదు చేస్తే వారికి తమ సొంత నిధులు 1116/– రూపాయలు ఇస్తామని మారపాక శ్రీను, యేసు ప్రకటించారు. ఇలా ఇవ్వడంవలన క్రీడాకారులు ఆట మీద శ్రద్ద వారి యొక్క నైపుణ్యం మరింత పెంచే అవకాశం ఉంటుందని శ్రీను తెలియజేసారు

# 'ఐఐఎఫ్ టి' కి కేంద్రం పెండింగ్ నిధులు విడుదల

- వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి ఐఐఎఫ్ టి క్యాంపస్
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ



పిఠాపురం నియోజకవర్గం, పొన్నాడ శివారు శీలంవారిపాలెం వద్ద నిర్మాణంలో ఉన్న ప్రతిష్టాత్మక ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్( ఐ ఐ ఎఫ్ టి ) కు కేంద్ర ప్రభుత్వం రూ. 28.43 కోట్లు పెండింగ్ నిధులు విడుదల చేసినట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రూ. 229.81 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఐ ఐ ఎఫ్ టి క్యాంపస్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50% నిధులు భరిస్తుండగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు రూ. 114.90 కోట్లు విడుదల చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ నిధులు కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో పలుమార్లు కేంద్రమంత్రి పీయుష్ గోయల్ ను వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపడంతో కేంద్రం సానుకూలంగా స్పందించి పెండింగ్ నిధులు రూ. 28.43 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులు వంద శాతం విడుదలవ్వడంతో త్వరలోనే నిర్మాణం పూర్తయ్యి, వచ్చే విద్యా సంవత్సరం నుండి ఐఐఎఫ్ టి క్యాంపస్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెండింగ్ నిధులు విడుదల చేసి క్యాంపస్ నిర్మాణానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ.. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సామర్లకోట మండలం, వేట్లపాలెం బాణాసంచా తయారీ ఘటనలో 22 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని, మృతి చెందిన బాధితులకు అండగా నిలిచి ఆదుకోవాలని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యసేవలు అందించడంతోపాటు మృతుల కుటుంబీకులకు ఉపాధి, పింఛను సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఈ సందర్భంగా కృష్ణ మాదిగ జిల్లా కలెక్టర్ కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లా అధికారయంత్రం బాధిత కుటుంబాలకు అండగా నిలిచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, డోకుబుర్ర భద్రం మాస్టారు, కొండేపూడి ఉదయ్ కుమార్, పసుపులేటి చిన్నబాబు, సిద్ధాంతపు బెన్ జాన్సన్, అనంతపురం రాజు, పలివెల నవీన్, తుమ్మలపల్లి సంతోష్ కుమార్, పాలపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సమావేశంలో జనసేన వైసిపి సభ్యుల మధ్య వాగ్వివాదం

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం



ఉప్పలగుప్తంలో ఎం పి పి దంగేటి జానకి అచ్యుత అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చెత్తపై వైసిపి జనసేన నామినేటెడ్ సభ్యల మధ్య వాగ్వివాదం తలెత్తి కొంతసేపు గందరగోళంగా మారింది. పంచాయితీ సర్పంచ్ లకు చివరి సమావేశం కావడంతో గోపవరం ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు పంచాయితీలో చెత్త తొలగించడంలేదని పొటోలకే పరిమితం అవుతున్నారని ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుందని అధికారులు సమాధానం చెప్పాలని మాట్లడు తుండగా జనసేనకు చెందిన గొల్లవిల్లి సొసైటి నామినేట్ అధ్యక్షుడు మంచెం బాలకృష్ణ అధికారులను నిలదీయరాదని పంచాయతీసెక్రటరిని నిలదీసి పని చేయించాలనిమీప్రభుత్వంలోనే అలా జరిగిందని మా ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని మాట్లాడటం మొదలు పెట్టగా జనసేనకు చెందిన నీటిసంఘం అధ్యక్షుడు కూడా లేచిమాటకలపడంతో పెద్ద పెద్ద కేకలు మధ్య గందరగోళ పరిస్థితి ఏర్పడింది. పరిస్తితిని చక్కదిద్దేందుకు ఇతర సభ్యులు ప్రయిత్నించడంతో ఎం డి ఒ .డి కృష్ణ మైక్ తీసుకుని వివరణ ఇవ్వడంతో సభ ముందుకు సాగింది. సర్పంచ్ లకు ఇదే చివరి సమావేశం కావడంతో సర్పంచ్ లకు తమ పదవీకాలంలో సహక రించిన అధికారులకు సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈసమావేశంలో జడ్పిటిసి గెద్దం సంపదరావు వాణిజ్య కార్పోరేషన్ డైరెక్టర్ కంకటాల రామం. సర్పంచ్ ల సమైఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవ రాజు మండల పరిషత్ వైస్ చైర్మెన్ సాదే శ్రీనివాసరావు . సర్పంచ్లు ఎంపిటీసీలు పంచాయతీ కార్యదర్శిలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

# ఇంటిపన్ను వసూళ్లపై అవగాహన

## గ్రామాల వారీగా ఎంపీడీఓ ఎ. రాజు పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండల పరిధిలో మొదుకూరు, చొప్పళ్ళ, మడికి గ్రామాల్లో పంచాయితీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇంటిపన్ను సకాలంలో చెల్లింపుపై ప్రత్యేక దృష్టి సారించిన ఎంపీడీఓ ఎ. రాజు సెలవు దినాల్లోనూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరైన ఇంటిపన్నును సమయానికి చెల్లించడం ప్రతి గృహ యజమాని బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. సెలవు రోజుల్లో కూడా అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికీ వెళ్లి పన్ను చెల్లింపుల ప్రాధాన్యతను వివరించడం విశేషం. ఇంటి పన్ను సకాలంలో చెల్లించడం ద్వారా గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా, కాలువల శుభ్రత వంటి మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీఓ తెలిపారు. పన్ను బకాయిలు పెరగకుండ ముందుగానే చెల్లించడం వల్ల జరిమానాలు తప్పించుకోవచ్చని కూడా సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యవసరమని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పన్నులు చెల్లించాలని కోరారు. గ్రామాల్లో పారదర్శకంగా వసూళ్లు నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ ఎ. రాజు చేపడుతున్న ఈ చొరవకు గ్రామస్తులు సానుకూలంగా స్పందిస్తున్నారు.

## జిఎంసి బాలయోగి 24 వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



అల్లవరం మండలం బోడసకురు గ్రామ పంచాయతీ కార్యాల యం వద్ద గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యం లో మాజీ లోక్సభ స్పీకర్ జిఎంసి బాలయోగి 24వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు, కోనసీమ ప్రాంత అభివృద్ధికి వెనలేని కృషి చేసిన మహానీయుడు బాలయోగి అని సర్పంచ్ విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు అరవ చంటి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీను, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ళ శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, ఓలేటి పరమేశ్వరరావు, రొక్కాల నాగేశ్వరరావు, అయిన మిల్లి సూర్యనారాయణ, దొమ్మేటి రాధాకృష్ణ, దొమ్మేటి రాజు, జల్లి రాధాకృష్ణ,అయి ల నాగేశ్వరరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి పోలీస్ లకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తాళ్లపూడి పోలీస్ లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనువాసు మరియు సురేష్ లు బల్లిపాడు గ్రామ శివారులోని ఒక బహిరంగ ప్రదేశంలో "కోత–బంతి" అనే జూదం ఆడుతూన్న వారిపై దాడి చేశారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుండి మొత్తం రూ. 1520/– నగదు మరియు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. వారిని అరెస్టు చేసి, కేసు నమోదు చేశామన్నారు.

# కుంభాభిషేకాన్ని మహోద్భుతంగా నిర్వహిద్దాం..

- దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లుండాలి
- అత్యున్నత ప్రమాణాలతో సౌకర్యాల కల్పన
- మూడు రోజుల ఆధ్యాత్మిక శోభతో సామాన్య భక్తులకే పెద్దపీట
- సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా కుంభాభిషేక మహోత్సవాన్ని మహోద్భుతంగా నిర్వహిద్దామని, దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవికశక్తి పునరుద్ధరణకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన ఈ సమావేశంలో పవిత్ర క్రతువైన కుంభాభిషేక కార్యక్రమాలపై చర్చించి.. భక్తులకు చేస్తున్న, ఇంకా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మొదటి రెండు రోజులు లక్ష చొప్పున, మూడో రోజున 1.5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందనే అంచనాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిన అవసరముందన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ క్యూలైన్లతో పాటు అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదానికి ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రత్యేకంగా గుర్తించి పాయింట్లలో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు శానిటేషన్ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగతో పాటు పులిహోర వంటి ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయా లని ఆదేశించారు. జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయడంతో పాటు సెక్టార్ల వారీగా అధికారులు, సిబ్బంది బృందాలను నియమించాలని సూచిం చారు. వైద్య సేవల శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ తో పాటు ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను కూడా క్రియాశీలం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.భక్తుల భద్రతకు భరోసా: సీపీ ఎస్వీ రాజశేఖరబాబుకుంభాభిషేక మహోత్సవాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు భక్తుల భద్రతకు భరోసాకల్పిస్తూ ఏర్పాట్లు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. డ్రోన్లు, సీసీ టీవీలు, ఏఐ కెమెరాలు వంటి సాంకేతికతను వినియోగిస్తామని.. పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణతో పాటు క్రౌడ్ మేనేజ్ మెంట్‌కు ప్రణాళికాయుతంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

దసరా ఉత్సవాల స్ఫూర్తితో: వీఎంసీ ధ్యానచంద్రభక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని, దసరా ఉత్సవాలతో పాటు అనేక కార్యక్ర మాలను చిన్న ఇబ్బంది కూడా లేకుండా విజయ వంతంగా నిర్వహించిన స్ఫూర్తితో కుంభాభిషేక మహోత్సవాన్ని కూడా విజయ వంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి పనిచే య నున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తెలిపారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్.. కుంభాభిషేక విశిష్టత, మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు, భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. మార్చి 6న యాగశాలలో ఉదయం 8 గంటల నుండి జరిగే యాగశాల ప్రవేశం దగ్గరి నుంచి8వ తేదీన ఉదయం 9:34 నిమిషములకు మేషలగ్నంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేకం క్రతువు వరకు కార్యక్రమాలను వివరించారు. పవిత్ర కార్యక్రమం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారి కరకమలములతో జరుగుతుందన్నారు. ముఖ్య మంత్రి, ప్రజా ప్రతినిధులు కూడా మహోత్సవాని కి హాజర వుతారని.. ఈ నేపథ్యంలో కలెక్టర్ సారథ్యంలో సమష్టి కృషితో ఆధ్యాత్మిక మహా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. మూడు రోజుల పాటు టికెట్లు లేకుండా ఉచిత దర్శనాలు ఉంటాయని, అదేవిధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల నేపథ్యంలో అంతరాలయం దర్శనంతో పాటు ఆర్జిత సేవలను రద్దు చేయడం జరుగుతుందని ఈవో వీకే శీనానాయక్ వివరించారు.సమావేశంలో విజయవాడ ఆర్డీవో టి.వి.సతీష్, ఆలయ ఈఈలు ఎల్.రమ, కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యుత్, విజయవాడ నగర పాలక సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం

### మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి,ఉండవల్లి:
విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరిగే కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు కుంభాభిషేక మహోత్సవం జరగనుంది. 8వ తేదీన అభిషేకం జరగనుంది. ఈ కార్య క్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కే శీనా నాయక్ పాల్గొన్నారు.

## పిఆర్సి పై పోరు బాట



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
పిఆర్సి విడుదల చేస్తారా ? ఉగాది పండుగ చేసుకోమంటారా? లేక రోడ్డుమీదకు రమ్మంటారా?" అంటూ ఉపాధ్యాయులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పిఆర్సి వెంటనే విడుదల చేయాలని, నాలుగు డీఏ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరోనా కాలం నుంచి ఇప్పటివరకు మరణించిన అనేక మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు ఇప్పటికీ తగిన కారుణ్య నియామకాలపై చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో భారీ ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు.

## ఒకే బైక్‌పై నలుగురు స్కూల్ మైనర్లు

### నిర్లక్ష్యానికి హద్దుల్లేవు



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
పట్టణంలోని ప్రధాన రహదారిపై నలుగురు స్కూల్ మైనర్లు ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణించిన ఘటన తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. హెల్మెట్‌లు లేకుండా, ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి రహదారిపై నిర్లక్ష్యంగా ప్రయాణించిన ఈ దృశ్యం ప్రజల్లో ఆందోళన కలిగి స్తోంది. 18 సంవత్సరాలు నిండని మైనర్లకు వాహనం నడపడం చట్ట విరుద్ధం. అదేవిధంగా ద్విచక్ర వాహనంపై డ్రైవర్‌తో పాటు ఒక్కరికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, నలుగురు కలిసి ప్రయాణిం చడం చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘించినట్లే అవుతుంది. ఇది కేవలం నిబంధనల ఉల్లంఘనే కాదు ..ప్రాణాలతో ఆటలాడటమే అని అభిప్రాయం ప్రజల వ్యక్తం అవుతుంది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, పోలీసుల పర్యవేక్షణ లోపం, ట్రాఫిక్ నియంత్రణలో సడలింపు వంటి అంశాలే ఇలాంటి ఘటనలకు కారణమవుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. చిన్న వయస్సులోనే చట్టాలను ధిక్కరించే ధోరణి పెరగడం సమాజానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, మైనర్లకు వాహనాలు అందిస్తున్న తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తు న్నారు. రోడ్డు భద్రత విషయంలో ఇకపై ఎలాంటి రాజీ ఉండకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రాబోయే 2029 ఎన్నికల్లో కూడా కూటమిదే ఘనవిజయం:వల్లభనేని బాలశౌరి



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం :
బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి మచిలీపట్నంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ రోజు రోజుకీ బలపడుతూ కూటమిని మరింత శక్తివంతం చేస్తోందని, 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. బందర్ పార్లమెంట్ నియోజకవర్గం రాబోయే ఎన్నికల్లో వైసీపీకి మొదటిగా చేజారే సీటు అవుతుందని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ కోసం నిధులు తీసుకురావడంలో వైసీపీ నాయకులు అడ్డంకులు సృష్టించడం దురదృష్టకరమని మండిపడ్డారు. ప్రజల అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయాలు అడ్డంకి కాకూడదని ఆయన హితవు పలికారు.జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నాలుగో డివిజన్ కార్పొరేటర్ ఛాయాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బందర్ జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి, పెద్ద ఎత్తున కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన శక్తి పెరుగుతోందని, ప్రజల మద్దతే తమకు అతిపెద్ద బలం అని వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. 2029లో కూటమి విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మంగినపూడి బీచ్‌లో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు



ప్రజాభూమిప్రతినిధి, మచిలీపట్నం :
కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం, తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన మంగినపూడి బీచ్ లో హోలీ వేడుకలకు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి ఆదేశాల మేరకు, బీచ్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఈ ఏడాది హోలీ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. పర్యాటక అభివృద్ధి లో మంగినపూడి బీచ్‌ను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ఈ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ప్రత్యేక ఏర్పాట్ల తో పర్యాటకుల సౌకర్యార్థం తాగునీరు, రక్షణ చర్యలు సాంస్కృతిక కార్యక్రమాలు



జరిపించారు. ప్రజా ప్రతినిధుల చొరవ స్థానిక పర్యాటక రంగానికి జవసత్వాలు అందించేందుకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలసౌరి ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ వేడుకల ద్వారా మంగినపూడి బీచ్‌కు కొత్త కళ రానుందని, పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చి రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. బీచ్ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై దాడి..

సుమారు 15 టన్నుల బియ్యం స్వాధీనం
జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ
ఒక్క బియ్యపు గింజ పక్కదారి పట్టినా సహించేది లేదని హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ/నందిగామ:
సోమవారం అర్ధరాత్రి వరకు పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారుల సంయుక్త బృందం జరిపిన విస్తృత తనిఖీల్లో భాగంగా వీరులపాడు మండలం, జయంతి గ్రామంలో ఆకస్మికంగా దాడి నిర్వహించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు.ఈ దాడిలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించినట్లు తెలిపారు.కాజా సత్యనారాయణకు చెందిన గోదాంలో సుమారు15 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సీజ్ చేసిన 295 బస్తాల రేషన్ బియ్యాన్ని తదుపరి చర్యలు నిమిత్తం కంచికచర్ల ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు చెప్పారు. అదేవిధంగా స్వాధీనం చేసుకున్న 8 వాహనాలను వీరులపాడు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని.. నివేదికల ప్రకారం సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పేదల కోసం ఉద్దేశించిన నిత్యావసర సరుకుల అక్రమ మళ్లింపును ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని, ఒక్క బియ్యపు గింజా పక్కదారి పట్టడానికి వీల్లేదని స్పష్టం చేశారు.



పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా నిరంతర తనిఖీలు చేస్తున్న ట్లు తెలిపారు.ఈ దాడిలో డీఎస్వో పి.వాణి, ఏఎస్వో వి.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ లు బి.రామకృష్ణ, సీహెచ్ సుమతి, ఆర్ఐ కె.కిషోర్, స్థానిక వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా భోగాపురం, విజయవాడ విమానాశ్రయాలు: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




- నిర్మాణ పనులపై మరోసారి సమీక్ష నిర్వహించిన రామ్మోహన్ నాయుడు
- విజయవాడ విమానాశ్రయ టెర్మినల్, భోగాపురం విమానాశ్రయాల నిర్మాణ పురోగతిని కేంద్ర మంత్రికి వివరించిన నిర్మాణ సంస్థలు.
- విజయవాడ, భోగాపురం నుండి నడపబోయే సర్వీసుల గురించి ప్రత్యేక ప్రస్తావన
- కీలక సూచనలు చేసిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ లో నిర్మితమవుతున్న విజయవాడ విమానాశ్రయ టెర్మినల్, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణ పనులపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు డిల్లీలోని తన కార్యాలయంలో మంగళవారం నాడు సమీక్ష నిర్వహించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI), బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (BCAS), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో పాటు, ఈ రెండు ముఖ్య ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్న సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. రెండింటి నిర్మాణ పురోగతిని ఈ సందర్భంగా నిర్మాణం చేపడుతున్న సంస్థల ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుకు వివరించారు. భోగాపురం ఇప్పటికే 97 శాతం నిర్మాణ పనులు పూర్తి కాగా.. రోడ్డు కనెక్టివిటి, ఇతర వసతుల నిర్మాణాలకు సంబంధించి పనులు మాత్రమే పూర్తి కావలిసి ఉన్నట్టు కేంద్ర మంత్రికి వివరించారు.

అదేవిధంగా విజయవాడ నూతన టెర్మినల్ పనులను కొత్త కాంట్రాక్టర్ కు బదలాయిస్తూ.. ఆ సంస్థ ప్రతినిధులతో నిర్మాణ దశకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. గతంలో అనేక దఫాలుగా భోగాపురం, విజయవాడ టెర్మినల్ నిర్మాణ ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రామ్మోహన్ నాయుడు.. ఈ సమీక్ష సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూ.. అధికారుల నుండి వివరణ తీసుకున్నారు. ఎయిర్ లైన్ భాగస్వామ్యులు కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. భవిష్యత్ లో విస్తరించబోతున్న సర్వీసు వివరాలను సైతం చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి. ఈ రెండు విమానాశ్రయాల నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చెయ్యాల్సిన సర్వీసుల వివరాలు, వాటి సమయాలు ఇందులో ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశను మార్చబోతున్న ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేసిన తరువాత.. రాష్ట్ర ప్రజల కనెక్టివిటి మరింత పెరగబోతోందని రామ్మోహన్ నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఆంధ్రప్రదేశ్ లో వచ్చి పెట్టుబడులు పెడుతున్న వేళ.. ఈ విమానాశ్రయాలు సైతం.. అభివృద్ధి వేగం పెంచేలా కీలక భూమిక పోషించనున్నాయని స్పష్టం చేశారు.

## మహా కుంభాబిషేకానికి రండి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆహ్వానపత్రిక అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఇంద్రకీలాద్రిపై ఈ నెల ఆరవ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు జరుగబోయే కుంభాభిషేక కార్యక్రమం ఆహ్వానంను మంగళవారం మధ్యాహ్నం రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దేవదాయ, దేవస్థానం యంత్రాంగం అందజేశారు.రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ ఆధ్వర్యంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ ముఖ్య మంత్రి వారికి కుంభాభిషేక ఆహ్వానం అందజేశారు.ఆలయ స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్, వేద పండితులు, అర్చకులు ముఖ్యమంత్రికి వేద ఆశీస్సులు అందజేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం అందజేయగా, శ్రీ అమ్మవారి చిత్రపటంను దేవదాయ శాఖ కమిషనర్, ఆలయం చైర్మన్, కార్యనిర్వాహణాధికారి అందజేశారు.




Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# నాటుసారాని అరికట్టండి

## బద్రవరం గ్రామంలో మహిళా సంఘం.....




ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

గ్రామంలో విచ్చలవిడిగా నాటు సారా అమ్మకాలు జరుగుతున్న నిలుపుదల చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏగుపాటి అర్జున్ రావు అన్నారు. ఈ మేరకు ఏలేశ్వరం మండలం బద్రవరం గ్రామంలో మంగళవారం అఖిల భారత ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏగుపాటి అర్జున రావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో ప్రతి గ్రామంలో నాటు సారా, నాసిరకం మద్యం, అనుమతుల్లేని గుట్కా పాన్ పరాకులు, గంజాయి విచ్చలవిడిగా అమ్ముతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. మాదకద్రవ్యాలకు బానిసలైన యువత తమ ఇష్టానుసారంగా బైక్ రైలు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ఈజీ మనీ కోసం దొంగతనాలకు పాల్పడుతూ చెడు మార్గాలు పట్టి జీవితాలను నాశనం చేసుకుంటుంటే పోలీసు యంత్రాంగం రాజకీయ పైరవీలతో తూతూ మంత్రంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులు కట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు . ఇక నాటు సారా అమ్మకం దారులు, బెల్ట్ షాపుల యజమానులు యదేచ్చగా మద్యాన్ని అమ్ముతుంటే సంబంధిత అధికారులు రాజకీయ పైరవీలకు తలొగ్గి మామూళ్ల మత్తులో జరుగుతున్నారంటూ వారు ఆరోపించారు. మద్యం వ్యాపారులైతే సిండికేట్ గా ఏర్పడి కూటమి ప్రభుత్వ నాయకుల ఆదేశాలతో ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముతూ మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారంటూ అర్జునరావు అన్నారు. అలాగే ఐఫ్వా మహిళ సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో భారీ ఎత్తున సారా అమ్మకాలు జరుగుతుంటే తమ భర్త, పిల్లలు మద్యానికి బానిసై నరకం చూపిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలాగే సాగితే కూటమి ప్రభుత్వంపై మరో రాష్ట్రవ్యాప్త సారా ఉద్యమం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి చంద్రమ్మ, గుల్ల పెద్ద సత్యవతి, శ్రీమంతుల నూకాలమ్మ, సీలి మరియమ్మ, విప్పర్తి కుమారి, ముప్పిడి నాగమణి, జొన్నాడ పాప తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణ వేళ భక్తిశ్రద్ధలతో పట్టు స్నానాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని ప్రజలు మంగళవారం సాయంత్రం జరిగిన సంపూర్ణ చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని పట్టు స్నానాలు, పట్టు విడుపు స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో గడిపారు. గ్రహణం ప్రారంభానికి ముందు ఉపవాస దీక్షలు చేపట్టి, గ్రహణ కాలమంతా దైవస్మరణలో నిమగ్నమయ్యారు. చంద్రగ్రహణం అనేది భూమి సూర్యుడు, చంద్రుడు మధ్యకు వచ్చి చంద్రుడిపై నీడ పడే ఖగోళ ప్రక్రియ. ఈ సమయంలో ఆహారం తీసుకోవడం నివారించి, మంత్రజపాలు, పారాయణాలు చేయడం శ్రేయస్కరమని పెద్దలు చెబుతారు. గ్రహణం ముగిసిన అనంతరం పవిత్ర స్నానాలు చేసి ఇళ్లలో శుద్ధి కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

## ఉదయాన్నే ఘోర ప్రమాదం ఒకరి మృతి

ప్రజా భూమి ప్రతినిధి-పెళ్ళకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చెంబెడు పాలెం గ్రామం వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది . చెంబెడు పాలెం గ్రామానికి చెందిన మధుసూదన్ 42 సంవత్సరాలు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది క్షత గాత్రునికి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మధుసూదన్ మృతదేహం వద్దకు చేరుకుని బోరున విలపించారు సమాచారం అందుకున్న పెళ్ళకూరు ఎస్సై ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు

### మహిళల భద్రతే ప్రధాన ధ్యేయం
### మాదకద్రవ్యాలపై యువకులు దూరంగా ఉండాలి
### ఎస్సై రాఘవేంద్ర



ప్రజా భూమి ప్రతినిధి-పిచ్చటూరు

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం పులిగుండ్రం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు భాగంగా మహిళలకు, యువకులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత,భద్రత,చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు అత్యవసర సమయాల్లో డయల్ 100 ను ఉపయోగించుకోవాలన్నారు.అదేవిధంగా యువకులు మాదకద్రవ్యాలకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకొద్దన్నారు మండలంలో మాదకద్రవ్యాలు కొనడం అమ్మడం ఏదైనా జరిగినట్లయితే నా దృష్టికి తీసుకురావాలని కోరారు. మండలంలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఎంజీఆర్ పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సంస్కారాలు నేర్చుకోవాలి

## ఉత్తరాంధ్ర సేవా ప్రముఖు సాయిరాం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

నేటి విద్యార్థులు చదువుతోపాటు... క్రమశిక్షణ,, సంస్కారాలు.. అలవర్చుకోవాలని.. ఇష్టపడి, కష్టపడి... చదివి... రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులందరూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని... విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర సేవా ప్రముఖ్ సాయిరాం పిలుపునిచ్చారు. నేడు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్య అధ్యక్షతన జరిగింది . విద్యార్థి దశ ఎంత ఉన్నతమైనదని, ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని, లక్ష్య సాధనకు కృషి చేయాలని, " శ్రమ మీ ఆయుధమైతే.. విజయం మీకు బానిసవుతుందని " వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల పరిపాలనాధి కారి తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపునిచ్చారు. పూర్వ విద్యార్థులు భూక్య ప్రశాంత్ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్(అట్టలు ) జామెంట్రీ బాక్స్ మరియు పెన్నులు బహుక రించారు. ఈ కార్యక్రమంలో విషయం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల పరిపాలనాధికారి తనికెళ్ల సత్య రవికుమార్, గ్రామ ఉపసర్పంచ్ యడ్లపల్లి శేషగిరిరావు,ఊర్రం కల శివ శంకర్, భూక్య ప్రశాంత్, కూరాకుల వెంకటేశ్వరరావు, కె. గౌరీ శ్రీ, వి. కామేశ్వరి, పేరం మహేష్, కొ వ్వాసి బాలాం జలి, పి. అమల, వివి లక్ష్మి మరియు 9 ఒ10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా వ్యాప్తంగా విజువల్ పోలీసింగ్

## ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు



ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజువల్ పోలీసింగ్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ప్రజలతో నేరుగా మమేకమవుతూ భద్రత, చట్టాలపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా పోలీసులు చర్యలు చేపట్టారు. ముఖ్య కూడళ్లు, విద్యాసంస్థలు, మార్కెట్ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయ ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలుపుతున్నారు.అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. మహిళలపై జరిగే నేరాల నివారణపై కూడా ప్రత్యేకంగా చర్చించారు. మహిళల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, అత్యవసర సమయంలో డయల్ 112 వంటి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విజువల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతుంది.

## జగన్మోహన్ రెడ్డి విశాఖ ఫ్యాక్టరీలో చనిపోయిన వారికి ఒక్కరికి కోటి రూపాయలు ఇస్తే

# చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 20 లక్షలు ఇవ్వడం నామోషీకం...

- చేతులుకాలిన తర్వాత....ఆకులు పట్టుకున్నట్టు సామెతగా వేట్లపాలెంలో ప్రభుత్వ అధికారులు తీరు....
- బాణ సంచ పరిశ్రమలో పేలడం సదా మామూలే.....
- దీనికి పూర్తి బాధ్యత రాష్ట్రప్రభుత్వాన్నిదే .....



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

కాకినాడ జిల్లాలో వేట్లపాలెం ప్రాంతంలో అనధికారికంగా కూడా చాలా ఉన్నాయి. ఇప్పటికీ కాకినాడ జిల్లాలో రాయవరం సంఘటన కలుపు కొని నాలుగు ప్రాంతాలలో ప్రాణ ప్రమాదాలు జరిగి ఉన్నాయి. ఇప్పుడు వేట్లపాలెం లో భారీ ఎత్తున పేదలు దళితులు మృత్యువాత పడి శవాలు మారి పోయి గుర్తు పట్ట లేనటువంటి పరిస్థితిలో ఉన్నారు.

బాణ సంచా పరిశ్రమ లో ప్రమాదమైన తయారీ గోడౌన్స్ ఏమి జరుగుతుందో అన్ని ప్రభుత్వానికి తెలుసు కానీ కొంతమంది రాజకీయ పార్టీ అండ దండలతో పూర్తి పర్మిషన్ లేకుండా చాలా పరిశ్రమలు నడుస్తున్నాయి. దీనిని అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం వారికి ముడుపులు అందడంతో బాణసంచ పరిశ్రమ వ్యాపారస్తులు విచ్చలవిడిగా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లడమే. ప్రజల శవాలుగా మారడం కారణం రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షలు ఇచ్చి చేతులు దులుపు కుంటే గత ప్రభుత్వంలో వైజాగ్ ప్రాంతంలో ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగితే. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది. కానీ 20 లక్షలు ఇచ్చి చేతులు దులుపు కున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం

ఇటువంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడవలసిన బాధ్యత ఉంది. కానీ సంఘటన జరిగినప్పుడు అందరూ చాలా దారుణం ఇటువంటి పరిశ్రమలు ఉండకూడదు అని అంటారు అధికారులు రాష్ట్ర ప్రభుత్వంకొద్ది రోజులకే మరిసి పోతుంది. ఇలా ఎన్ని జరగలేదు మీరు చనిపోయిన 23 కుటుంబాలకు న్యాయం చేయాలంటే మళ్ళీ వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు వారి కుటుంబానికి ఉద్యోగం వారి పిల్లలకు విద్యాభ్యాసం ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం వారికి ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా.ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్ రావు డిమాండ్ చేశారు. సీపీఐఎంఎల్. వినోద్ మిశ్రా పార్టీ ఏలేశ్వరం మండల కార్యదర్శి గంటెడీపెదనాగమని. సహాయ కార్యదర్శి కందుల ప్రసాద్. గునాపు వరలక్ష్మి పలప సుందరి మశెరపు రాజారావు కందుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం

# పంచాయతీ పరిధిలోని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాల రాజు మంగళవారం పంపిణీ చేశారు. వంకవారిగూడెం పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు, భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందన్నారు. రైతు భూమి అతని ఆస్తి మాత్రమే కాకుండా కుటుంబానికి భవిష్యత్తు భరోసా అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రైతులకు రుణాలు, పథకాలు, సబ్సిడీలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.భూ రికార్డుల శుద్ధి, పారదర్శకత మరియు రైతుల హక్కుల పరిరక్షణలో ఈ పాస్ పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. రైతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, కోల మధు, నాలి శ్రీనివాస్, మద్దాల నారాయణ, దేవుడు శ్రీనివాస్, ఎడ్లపల్లి శేషగిరిరావు, తమ్మన సాంబశివరావు, స్థానిక సర్పంచ్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రి-సర్వే డిటి పెద్దిరాజు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## కోఆప్షన్ పద్ధతిలో ఎన్నిక.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం ఏ. పి. ఎన్ జి. జి. ఓ. అసోసియేషన్ తాలూకా యూనిట్ భవనం రామచంద్రపురం నందు రామచంద్రపురం తాలూకా యూనిట్ అత్యవసర సమావేశం సమావేశం ఎ. పి. ఎన్. జి. జి. ఓ. రామచంద్రపురం తాలూకా యూనిట్ తాత్కాలిక అధ్యక్షులు వి. గౌరీ శంకరరావు అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంము లో తాలూకా అధ్యక్షునిగా పెట్టా సత్యనారాయణ పంచాయితీ రాజ్ నుంచి ఆర్గనైగజిగ్ సెక్రటరీగా ఎ. వి. వి. సత్యనారాయణ పశు శంవర్ధక శాఖలో కో అప్షన్ పద్దతి లో ఎన్నుకున్నారు . ఈ కో అప్సన్ కు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు చిక్కాల సూర్యారావు పరిశీలకులుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమానికి డా, బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా జె. ఎ. సి . అధ్యక్షులు మాధవరపువెంకటేశ్వర్లు రావు ముఖ్య అతిదులు గా హాజరయ్యి నూతనంగా ఎన్నికైన కార్యవర్గము ను అభినందించారు ఈ కార్యక్రమం లో రామచంద్రపురం తాలూకా యూనిట్ కార్యదర్శి శ్రీ ఎన్. శ్రీనివాసరావు కోశాధికారి ఎమ్. విశ్వేశ్వరరావు ఉపాధ్యక్షులు డాక్టర్. ఎస్. ప్రవీణ్ ఏ. శ్రీనివాస్ శ్రీ రాజా జాయింట్ సెక్రటరీ లు వెంకట్రావు అశోక్, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్యాస్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి పరిధిలోని గ్యాస్ వినియోగదారులు ముందస్తుగా ఖాళీ సిలిండర్లను నింపించుకుని సిద్ధంగా ఉంచుకోవాలని శ్రీ భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ పి.వి. శ్రీనివాసరావు సూచించారు. ప్రస్తుతం ఏజెన్సీ వద్ద ఎలాంటి పెండింగ్ బుకింగ్స్ లేవని ఆయన తెలిపారు. అనుకోని పరిస్థితులు తలెత్తిన సందర్భాల్లో గ్యాస్ సరఫరాలో ఆలస్యం జరగకుండా ఉండేందుకు వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ వద్ద ఖాళీ సిలిండర్ ఉంటే వెంటనే బుకింగ్ చేసుకుని నింపించుకోవాలని సూచించారు. వినియోగదారులు సహకరిస్తే అవసరమైన సమయంలో సకాలంలో సరఫరా అందించేందుకు ఏజెన్సీకి కూడా సౌలభ్యం కలుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి ఇబ్బందికర పరిస్థితులను నివారించుకోవాలని ఆయన కోరారు.

## అంబటి, జోగికి కోట వైసీపీ నేతల పరామర్శ



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

రాష్ట్రంలో కూటమి అరాచక పాలన నడుస్తోందని.. వచ్చే ఎన్నికల్లో ఈ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. ఇటీవల కేసులు ఎదుర్కోవడంతో పాటు జైలుకు వెళ్లి వచ్చిన మాజీ మంత్రి అంబటి రాంబాబుతో పాటు మరో మాజీ మంత్రి జోగి రమేష్‌ను కామవరపుకోట మండల వైసీపీ నాయకులు విజయరాజు ఆధ్వర్యంలో గుంటూరు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అంబటిని పరామర్శించిన వైసీపీ నేతలు కూటమి పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంబటి, జోగిని పరామర్శించిన వారిలో మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ, వైఎస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ నాగసరస్వతీ, టౌన్ ప్రెసిడెంట్ బొల్లు సత్యనారాయణ, సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్‌రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిశెట్టి సిద్ధిరాజు, అడ్డరోడ్డు ఏసు, గురజాల పార్థసారథి, కామవరపుకోట, రామన్నపాలెం గ్రామాల పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## జనసేన ను బలోపేతం చేద్దాం : ఉయ్యాల ప్రవీణ్

ప్రజా భూమి ప్రతినిధి-నాయుడుపేట టౌన్

సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం వద్దిగుంట కండ్రిగ చలివేంద్రం మేనకూరు లో జనసేన ఇంచార్జ్ ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పర్యటించారు. పలువురు జనసేన కార్యకర్తలకు క్రియాశీలక సభ్యత్వలను తానే స్వయంగా గ్రామ గ్రామాలలోకి పట్టణాలలోకి వెళ్లి యువతతో మరియు గ్రామ పెద్దలతో జనసేన గురించి జనసేన పార్టీ యొక్క అజెండా గురించి అవగాహన కల్పించి తానే స్వయంగా సభ్యత్వం నమోదు చేస్తున్నారు నమోదు చేసుకున్నారు అధినేత ఆదేశాల మేరకు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీకి బలంగా జనసేన నాయకులు జనసేవకులు ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

